# మానవహక్కుల కమిషన్ ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ
## పాల్గొన్న పట్టణ సిఐ విజయ్ కుమార్



**షాద్‌నగర్, ప్రభాతవార్త, జులై2:** జాతీయమానవహక్కుల కమిషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని వెంకటేశ్వర కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్కూల్‌బ్యాగులు, పలకలు, వాటర్ బాటిళ్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ పట్టణ సీఐ విజయ్‌కుమార్ పాల్గొని మాట్లాడుతూ ఇలాంటి మంచి కార్యక్రమాలకు దాతలు ముందుకు రావడం సంతోషకరంగా ఉందన్నారు. ఈ సందర్భంగా దాత, ఎన్‌హెచ్‌ఆర్‌సీసీబీ రంగారెడ్డి జిల్లాఅధ్యక్షుడులక్కాకుల అనిల్‌కుమార్‌ను ఆయన అభినందించారు. ఎన్‌హెచ్‌ఆర్‌సీసీబీఅధ్యక్షుడు సురేష్‌సింగ్ పురోహిత్, తెలంగాణ రాష్ట్రలీగల్ అడ్వైజర్ చందనా జైన్, మహిళా లీగల్ అడ్వైజర్ దుర్గాదేవిలోథ్, ఎంఈవో మనోహర్, హెచ్ఎం శశికళ పాల్గొన్నారు.

రంగారెడ్డి I వికారాబాద్ I మేడ్చల్
వార్త



# హనుమాన్ విగ్రహం ధ్వంసం..
## ఆందోళనకు దిగిన హిందూ సంఘాల నాయకులు



**వికారాబాద్, జులై 2, ప్రభాతవార్త :** గుర్తు తెలియని దుండగులు హనుమాన్ విగ్రహాన్ని ధ్వంసం చేయడంతో హింధూ సంఘాల నాయకులు ఆందోళనకు దిగారు. వివరాల్లోకి వెళ్ళితే..వికారాబాద్ పట్టణంలోని ఐటీఐ కళాశాల ఆవరణలో హనుమాన్ దేవాలయం ఉంది. గుర్తు తెలియని దుండగులు మంగళవారం రాత్రి సమయంలో ఆలయంలోని హనుమాన్ విగ్రహాన్ని ధ్వంసం చేశారు. విషయం తెలుసుకున్న హిందూ సంఘాల నాయకులు, బీజేపీ నాయకులు నిరసన ర్యాలీ నిర్వహించి ఎంఆర్‌పీ చౌరస్తాలో ఆందోళన చేశారు. సీసీ ఫుటేజీ ఆధారంగా దుండగులను అరెస్టు చేసి చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ధ్వంసమైన హనుమాన్ విగ్రహాన్ని పరిశీలించి ఆధారాలు సేకరించారు. దుండగులను త్వరలోనే పట్టుకుని చట్టరిత్యా చర్యలు తీసుకుంటాని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

# పరిగి తహసీల్దార్‌ను సస్పెండ్ చేయాలి



**దుద్యాల్, జూన్2, ప్రభాతవార్త:** జిల్లాలోని పరిగి మండల పరిధిలోని రంగంపల్లి, గోవిందపూర్ గ్రామాల్లో ప్రభుత్వ భూమిని అక్రమంగా ఇతర వ్యక్తులకు రిజిస్ట్రేషన్ చేసిన పరిగి తహసిల్దార్ ఆనంద్ రావు పై చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాల నాయకులు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్య, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హక్కుల పోరాట సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్తూరు చంద్రయ్య లు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ ప్రధాన చౌరస్తాలో వారు నిరసన వ్యక్తం చేశారు. పరిగి మండలం రంగంపల్లి గ్రామానికి చెందిన 146 సర్వే నెంబర్లు 4.17 ఎకరాల ప్రభుత్వ భూమిని కలదు. ఇందులో ఒక ఎకరా భూమి ఇతర వ్యక్తులకు పరిగి తహసిల్దార్ పట్టా చేశారని, అలాగే గోవిందపూర్ రెవె న్యూ పరిధిలో 95 సర్వేనెంబర్‌లో 16 ఎకరాల భూమిని కూడ అక్రమంగా ఇతర వ్యక్తులకు పట్టా చేశాడని అన్నారు. ఇలా ప్రభుత్వ భూముల ు డబ్బుకు ఆశపడి ఇతర వ్యక్తులకు రిజిస్ట్రేషన్ చేయడం నేరం అని ఆరోపించారు. ఆనంద్ రావు అవినీతి అక్రమాలపై విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు శ్రీనివాస్, సాయికుమార్, సాయిలు, మదరయ్య, జనార్దన్, రాములు, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# మినీ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు ప్రోత్సాహం
## తెలంగాణ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ అధికారి నవీన్ కుమార్ బసురి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 2, ప్రభాతవార్త :** చిన్న స్థాయి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపనకు ప్రోత్సాహం కల్పించడం జరుగుతుందని తెలంగాణ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ అధికారి నవీన్ కుమార్ బసురి తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని పరిశ్రమల శాఖకార్యాలయంలో జనరల్ మేనేజర్ మహేశ్వర్ అధ్యక్షతన మంగళవారం ప్రధాన మంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ పై వ్యవసాయ, ఉద్యానవన, మత్స్య , పశు సంవర్ధక శాఖల అధికారులు ఇతర సంబంధిత శాఖల అధికారులకు ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి తెలంగాణ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ అధికారి నవీన్ కుమార్ బసురి ముఖ్యతిథిగా విచ్చేసి ప్రధాన మంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ స్కీమ్ పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పథకం యొక్క ప్రాముఖ్యత ను, ప్రభుత్వ మద్దతను గురించి సమగ్ర సమాచారము ు అధికారులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఫుడ్ ప్రాసెసింగ్, రైతుల ఆదాయ వృద్ధి, ఉపాధి అవకాశాల పెంపు, వ్యవసాయ ఉత్పత్తులకు విలువ వృద్ధి తదితర అంశాలపై ప్రభుత్వం యోచిస్తుందన్నారు. ఈ పథకం ద్వారా ఆర్థిక సహాయం, సాంకేతిక మద్దతను, బ్రాండింగ్, ప్యాకేజింగ్, లేబెలింగ్, మార్కెటింగ్ లింకేజెస్, రుణాల సదుపాయాలు వంటి అంశాల ు ప్రభుత్వం కల్పించడం జరుగుతుందన్నారు. పథకంలో భాగంగా వ్యక్తిగత యూనిట్లకు 35 శాతం రాయితీ, గరిష్ఠంగా 10లక్షల వరకు సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. సమూహ ప్రాజెక్టులకు(ఎఫ్పిఓలు, స్వయం సహాయక సంఘాలు, ప్రొడ్యూసర్ గ్రూపులకు) గరిష్ఠంగా 3 కోట్ల వరకు రాయితీ పొందవచ్చని ఆయన వివరించారు. వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక, మత్స్య ఉత్పత్తుల ప్రాసెసింగ్, విలువ వృద్ధి, బ్రాండింగ్, మార్కెటింగ్, రుణమద్దతు తదితర అంశాల్లో ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహాయపడుతుందని ఆయన తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు ఈ పథకం గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని, జిల్లాలో మరింత మందిలబ్ధిదారులు ఈపథకం ప్రయోజనాల ు పొందేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు జిల్లాపరిశ్రమలకేంద్రం 8121009155 ఫోన్ నెంబరుద్వారా సంప్రదించాలని ఆయన సూచించారు.

ఈసదస్సులోవ్యవసాయ, పట్టు పరిశ్రమ, పశుసంవర్ధక, మత్స్యశాఖఅధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ అధికారి నవీన్ కుమార్ బసురి

# ఉచితంగా వైద్యసేవలు అందించడం గొప్పవిషయం



**షాద్‌నగర్, ప్రభాతవార్త, జులై2 :** నిరుపేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం ఎంతో గొప్ప విషయమని స్థానిక ఎస్ఐ రవీంద్ర నాయక్ అన్నారు. బుధవారం కొందుర్గు మండల పరిధిలోని ఉమ్మెంతాల గ్రామంలో పట్నం మహేందర్ రెడ్డి మెడికల్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో ఉన్నత చదువులు చదివిన వైద్యులు వచ్చి ఉచితంగా వైద్య సేవలు అందించడాన్ని గ్రామస్థులు అదృష్టంగా భావించాలని, ఈ వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ వైద్య శిబిరంలో వైద్యుల బృందం వంశీ రెడ్డి, విజయరెడ్డి, మమతా రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాయికంటి కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, వివిధ పార్టీల నాయకులు వెంకట్ రెడ్డి, అనంత రెడ్డి, నర్సింహ్మా రెడ్డి, రాంచంద్రయ్య, కబీర్, మల్లేష్, పాండు, కమురుద్దిన్, పంచాయతీ కార్యదర్శి నిరంజన్, క్యాంపు ఇంచార్జి అంజిరెడ్డి, ు పాల్గొన్నారు.

# 28వ వార్డు బిసిసేన మహిళా కమిటీ ఏర్పాటు



**షాద్ నగర్, ప్రభాతవార్త, జులై 2 :** పట్టణంలోని 28వ వార్డులో బీసీసేన మహిళా కమిటీని ఏర్పాటు చేసినట్లు పట్టణ బీసీసేన మహిళా అధ్యక్షురాలు కాటం భాగ్యలక్ష్మీ గౌడ్ తెలిపారు. సామాజిక బాధ్యతతో ప్రతి మహిళ హక్కుల సాధన కోసం ముందుకు రావాలని ఆమె పిలుపు నిచ్చారు. పట్టణంలో బీసీసేన కమిటీల ఏర్పాటును విస్తృతం చేస్తానని అన్నారు. కమిటీ అధ్యక్షురాలిగా హౌసుల రాములమ్మ, ఉపాధ్యక్షురాలు పావని సహస్ర, ప్రధాన కార్యదర్శిగా పల్లాటి లత, కార్యదర్శిగా భాగ్యమ్మ గౌడ్, కోశాధికారిగా పల్లాటి మధుప్రియలను నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సేన అసెంబ్లీ అధ్యక్షుడు కత్తి చంద్రశేఖరప్ప, అసెంబ్లీ మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి, ఉపాధ్యక్షురాలు ఏలూరు వసంత, ప్రధాన కార్యదర్శి సౌజన్య, ప్రచార కార్యదర్శి చెరుకు మమత, నందిగామ మండల ఉపాధ్యక్షుడు నరసింహులు, నవాబ్‌పేట మండల నాయకుడు శ్రీనివాస్, 15వ వార్డు అధ్యక్షురాలు సింధూర, పట్టణ అధ్యక్షురాలు అరుణ గౌడ్, కమ్మరి సరస్వతి, శ్రీలత, సంతోష, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఫీజుపై ఎబివిపి ఆందోళన..అరెస్ట్



**ఘట్‌కేసర్, జూలై 2, ప్రభాతవార్త:** విద్యార్థులకు మొత్తం ఫీజు చెల్లించాలంటూ ఇబ్బందులకు గురి చేయడం తగదని అఖిల భారత విద్యార్థి పరిషత్ రాష్ట్ర కార్యసమితి సభ్యులు అంకం శ్యామ్‌కిరణ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్‌లోని సంస్కృతి కళాశాల ముందు బుధవారం విద్యార్థుల పరీక్షా ఫీజులు చెల్లించుకోవాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కళాశాల గేటు మందు శ్యామ్‌కిరణ్‌తో పాటు నాయకులు బైఠాయించి నినాదాలు చేశారు. ప్రభుత్వం నుండి పెండింగ్‌లో ఉన్న నాలుగు సంవత్సరాల మొత్తం ఫీజులు చెల్లిస్తేనే పరీక్ష ఫీజు తీసుకుంటామని ఎస్‌సీ విద్యార్థుల జీవితాలతో యాజమాన్యం ఆటలాడుకుంటుందని శ్యామ్‌కిరణ్ ఆరోపించారు. డైరక్టర్, ప్రిన్సిపాల్‌ను విద్యార్థులు వేడుకున్నా పట్టించుకోకుండా మొత్తంపీజు కట్టాలంటూ ఒత్తిడి చేయడంతో వారు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. కళాశాల యాజమాన్యం పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘట్‌కేసర్ ఎస్ఐ బి.ప్రభాకర్‌రెడ్డి సిబ్బందితో చేరుకొని ఆందోళన చేస్తున్న ఏబీవీపీ నాయకులను బలవంతంగా పోలీస్‌స్టేషన్‌కు తరలించారు

# తెల్ల చందనం అక్రమంగా తరలిస్తున్న ముఠా అరెస్ట్
## చేవెళ్ల అసిస్టెంట్ కమీషనర్ అఫ్ పోలీస్ కిషన్ వెల్లడి

**- 35 లక్షలు విలువగల తెల్లచందనం చెక్కలు స్వాధీనం**

**చేవెళ్ల, జులై 2, ప్రభాతవార్త:** తెల్ల చందనం అక్రమంగా తరలిస్తున్న ముఠాను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని చేవెళ్ల అసిస్టెంట్ కమీషనర్ అఫ్ పోలీస్ కిషన్ తెలిపారు. బుదవారం చేవెళ్ల పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. సైబరాబాద్ తెల్ల చందనం చెక్కలనురాష్ట్ర సరిహద్దులను దాటిస్తున్నట్లు పోలీస్ కమీషనరేట్ పరిధిలోని మాధాపూర్, చేవెళ్ల ఎస్ఓటీ పోలీసులకు సమాచారం రావడంతో దాడి చేసి సుమారు 35 లక్షలు విలువ గల తెల్ల చందనం చెక్కలను స్వాదీనం చేసుకున్నారని తెలిపారు. జులై 1వ తేదిన మద్యాహ్నం ఒంటి గంటలకు మదాపూర్, చేవెళ్ల ఎస్ఓటి పోలీసులు బస్తేపూర్ స్టేజి సమీపంలో ఐచర్ వాహనం నంబర్ ఎంహెచ్25ఎజె3689 తనీఖీ చేయగా అక్రమంగా రవాణా చేస్తున్న సుమారు 1టన్ను తెల్లచందనంను స్వాదీనం చేసుకున్నారు.

వాహనంను తనిఖీ చేస్తున్నప్పుడు వాహనం ఖాళీగా ఉండగా డ్రైవర్‌తో పాటు ఇద్దరు వ్యక్తులు పొంతన లేని సమాదానం చెప్పడంతో వాహనంను క్షుణ్ణంగా పరిశీలించగా తెల్ల చందనం చెక్కలు లభించాయని తెలిపారు. డ్రైవర్ క్యాబిన్ వెనుకభాగంలో అనుమానం కలిగించే రహస్య విభాగంలో దాచి పెట్టారు. రహస్య ప్రదేశంలో పసుపు, నలుపు రంగుల్లో ఉన్న ఫర్టిలైజర్ బ్యాగులను ఒకదానిపైన ఒకటి పెట్టి ఉన్నాయని, వాటిలో చిన్న తెల్ల చందనం చెక్క ముక్కలను దాటినట్లు గుర్తించారు. అటవీ శాఖ అధికారులు అక్కడికి వచ్చి పరిశీలించగా సాంటాలమ్ అల్బమ్ అనే శాస్త్రీయ పేరు కలిగిన తెల్ల చందనంగా గుర్తించారు. పూర్తిగా సహస్య ప్రదేశంను తెరిచి చూడగా సుమారు 1 టన్ను తెల్ల చందనం చెక్కలను, ఎంహెచ్25ఎజె3689 నబంర్ గల ఐచర్ వాహనంను, నాలుగు మొబైల్ ఫోన్‌లు, ఆంధ్రా పెర్ఫ్యూమ్స్ ఫ్యాక్టరీ యాజమాని అబ్దుల్లా కున్ని, మేనేజర్ సదిక్, సూపర్ వైజర్ కేపీపీ ఫుహైబ్, డ్రైవర్ అబ్దుల్ ఆజీజ్, వ్యవసాయ దారుడు విజయ్ హన్మంత్ మానే లను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. మహరాష్ట్ర సంగ్లీ జిల్లా జాత్ తహసీల్‌లోని ఉన్నాడీ గ్రామంలోని సర్వేనంబర్ 89బై1,87బై6లో విస్తర్ణం 6.15 ఎకరాలు వ్యవసాయ భూమిలో సుమారు 15 సంవత్సరాలుగా 3000 తెల్ల చందనం మొక్కలు నాటించారని తెలిపారు. నిందితులు మొత్తం అక్రమంగా తెల్లచందనం చెక్కలను వివిధ రాష్ట్రాలకు విక్రయిస్తూ పెద్ద మొత్తంలో డబ్బులను సంపాదిస్తున్నారని తెలిపారు. అక్రమంగా తరలిస్తున్న తెల్ల చందనం చెక్కలు షాబాద్ మండలం తాళ్లపల్లి గ్రామంలోని సర్వేనంబర్ 141బైలో గల ఆంధ్రా ఫ్యాక్టరికి తరలిస్తుండగా మార్గ మద్యంలోనే పోలీసులు పట్టుకున్నారు. 2025 జూన్ మాసం నుండి ఇప్పటి వరకు సుమారు 200 తెల్లచందనం చెట్లను నరికినట్లు తెలిపారు. పట్టుబడిన తెల్లచందనం చెక్కలు ధర కిలోకు రూ.3000 నుండి 3500 వరకు ఉంటుందన్నారు. అక్రమంగా తరలిస్తున్న తెల్లచందనం చెక్కలను పక్క సమాచారంతో పట్టుకున్న మాదాపూర్ ఎస్ఓటి, చేవెళ్ల పోలీసులను సైబరాబాద్ కమీషనర్ మహంతీ, రాజేంద్రనగర్ డిసిపి శ్రీనివాస్‌లు అభినందించారు. తెల్లచందనంను స్వాదీనం చేకుని నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల సిఐ శ్రీధర్ భూపాల్, ఎస్ఐ వనం శిరిష, ఎస్ఓటి పోలీసులు పాల్గొన్నారు.



చేవెళ్ల పోలీసు స్టేషన్‌లో విలేకరుల సమాశంలో వివరాలను వెల్లడిస్తున్న చేవెళ్ల అసిస్టెంట్ కమీషనర్ అఫ్ పోలీస్ కిషన్

# లంచం తీసుకుంటూ ఎసిబికి చిక్కిన తహసిల్దార్ నాగార్జున

**-తాసిల్దార్ కార్యాలయం ఎదుట రైతులు సంబరాలు**

**తలకొండపల్లి జూలై1 ,ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలో లోని తహసిల్దార్ కార్యాలయంలో డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ కోసం 10000 రూపాయలు లంచం తీసుకుంటూ తాసిల్దార్ నాగార్జున ఏసీపీకి పట్టుబడ్డాడు. ఏసీబీ రంగారెడ్డి జిల్లా రేంజ్ ఆనంద్ కుమార్ వివరాల ప్రకారం తలకొండపల్లి మండలం అంతారం గ్రామానికి చెందిన ఇనుముల సాయమ్మ అనే మహిళ రైతు తనకున్న 22 గంటల భూమిని తన కుమారులకు రిజిస్ట్రేషన్ చేసేందుకు జూన్ నెల 9న ప్లాట్ బుక్ చేసుకుంది.

అనంతరం జూన్ 10న అనంతరం జూన్ 10 న తలకొండపల్లి తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లి తహసిల్దార్ నాగార్జునను కలిసి నా కుమారులకు డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ చేయమని నా కుమారులకు డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ చేయమని కోరగా అందుకు తాసిల్దార్ నాగార్జున సతాయించినట్లు ఆమె తెలిపారు. గత వారం రోజులుగా ప్రతిరోజు తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి తాసిల్దార్ దగ్గర పని చేస్తున్న వీఆర్ఏ యాదగిరిని కలువగా ఒకొక డాక్యుమెంట్ కు 2000 చొప్పున 12000 రూపాయలు కావాలని చెప్పాడు. దీంతో అన్ని డబ్బులు ఇచ్చుకోమని ఏసిపి అధికారులను సంప్రదించారు.

దీంతో జులై 1న డాక్యుమెంటరీ రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన మహిళా రైతు కుమారుడి నుంచి పదివేల రూపాయలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎసిపి డిఎస్పి ఆనంద్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ రైతుల నుంచి డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ కోసం పదివేల రూపాయలు లంచం తీసుకుంటుండగా పట్టుబడినట్లు ఆయన తెలిపారు. తాసిల్దార్ నాగార్జున కు చెందిన సొంత ఇల్లు తదితర స్థలాలపై ఏసీబీ ఆధ్వర్యంలో విచారణ జరుగుతుందని ఆయన తెలిపారు. టపాకులు కాల్చి సంబరాలుతలకొండపల్లి తాసిల్దార్ నాగార్జునను ఏసీబీ అధికారులు లంచం తీసుకుంటుండాగా పట్టుకోవడంతో తాసిల్దార్ కార్యాలయం బయట రైతులు కొంతమంది నాయకులు టపాకాయలు కాల్చి సంబరాలు చేర్చుకున్నారు. తాసిల్దార్ నాగార్జున ప్రతి వారిని పిడించేవాడని డబ్బులు లేనిదే ఏ పని ముందుకు కదిలేది కాదని ఈ సందర్భంగా తెలిపారు.



ఎసిబికి పట్టుబడ్డ తలకొండపల్లి తాసిల్దార్ నాగార్జున వీఆర్‌ఏ యాదగిరి

# యువకుడి ఆత్మహత్య



**వికారాబాద్, జులై2, ప్రభాతవార్త :** ఆర్థిక ఇబ్బందులతో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నసంఘటన వికారాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. వనపర్తిజిల్లా గోపాల్‌పేట్ మండలంఏదుట్ల గ్రామానికి చెందిన సంగనమోని రమేశ్ హైదరాబాద్ నగరంలో ప్రైవేటు ఉద్యోగం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. మంగళవారం బయటికి వెళ్తానని చెప్పి రమేశ్ ఇంట్లో వారికి చెప్పి వెళ్ళాడు.

తిరిగిఇంటికి రాకపోవడంతో నగరంలోని గుడిమాల్కాపూర్ పోలీస్ స్టషన్‌లో కుటుంబసభ్యులు ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు రమేశ్ ఫోన్ నెంబరు ఆధారంగా కేసు దార్యప్తు చేపట్టడంతో అనంతగిరి అటవీ ప్రాంతంలో రమేశ్‌ఫోన్ లొకేషన్ చూపి స్తుందని కుటుంబ సభ్యులకు తెలిపారు. దీంతో అనంతగిరి అటవీ ప్రాంతంలో రమేశ్ కోసం కుటుంబ సభ్యులు బుధవారం గాలించారు. అనంతగిరి వ్యూ పాయింట్ వద్ద ఓ చెట్టుకు ఉరి వేసుకుని రమేశ్ ఆత్మహత్య చేసుకోవడాన్నికుటుంబ సభ్యులు గుర్తించారు.

దీంతో స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వికారాబాద్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రమేశ్ ఆర్థిక ఇబ్బందుల వల్లనే ఆత్మహత్య చేసుకున్నాడని మృతుని కుటుంబ సభ్యులు పోలీసులకు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ భీమ్‌కుమార్ తెలిపారు.

# 4న ఎల్‌బి స్టేడియంలో నిర్వహించే
# బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలి రావాలి



చేవెళ్ల పద్మవతి కన్వెన్షన్ హాల్‌లో గ్రామ స్థాయి కమిటి సభ్యుల సమావేశంలో మాట్లాడుతున్న చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య

## ఏమ్మెల్యే కాలే యాదయ్య పిలుపు

**చేవెళ్ల, జూలై 2, ప్రభాతవార్త:** జై బాపు..జై..భీం..జై సంవిదాన్ కార్యక్రమలో భాగంగా జూలై 4వ తేదిన నగరంలోని ఎల్‌బి స్టేడియంలో నిర్వహించే బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య పిలుపునిచ్చారు. బుదవారం చేవెళ్ల పద్మవతి కన్వెన్షన్ హాల్‌లో టిపిసిసి వైస్ ప్రెసిడెంట్, చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జి బొంతురామ్మోహన్, నారాయణపేట్ శాసనసభ్యులు పర్ణికరెడ్డిల అద్వర్యంలో గ్రామ స్థాయి కమిటి సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నిర్వహించే సభకు పెద్ద ఎత్తున పాల్గోని విజయవంతం చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్కరు పాటు పడాలన్నారు. గ్రామ స్థాయిలోపార్టీని మరింత బలోపేతనంగా చేయాలన్నారు. రానున్న స్దానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్దులు విజయానికి ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలన్నారు. ప్రభుత్వం చేపడుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశ పెడుతుందని, ప్రభుత్వ పథకాలు లబ్దిదారుకలు చేరేవిధంగా చూడాలన్నారు. కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న సభకు పెద్ద ఎత్తున కార్యకర్తలు నాయకులు హాజరు కావాలన్నారు.

ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటి డైరెక్టర్‌లు పాండు, జెఎల్‌ఆర్, చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ పెంటయ్యగౌడ్, వైస్ చైర్మన్ రాములు, చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ గోనే ప్రతాప్‌రెడ్డి, మాజీ ఎంపిసిటిలు బక్కరెడ్డి రవీందర్‌రెడ్డి, గుండాల రాములు, మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల మండల అద్యక్షుడు వీరేందర్‌రెడ్డి, చేవెళ్ల మున్సిపల్ అద్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, సీనియర్ నాయకుడు మర్పల్లి క్రిష్ణారెడ్డి, ఆగిరెడ్డి, పడాల రాములు, షాబాద్ దర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన జలమండలి ఉద్యోగులు



మొగళ్ళ రాజీరెడ్డిని సత్కరిస్తున్న జలమండలి ఉద్యోగులు

**సైఫాబాద్, జులై 2 ప్రభాతవార్త:** జలమండలిలో ఐఎన్‌టియుసి కంగార్ యూనియన్ విజ్ఞప్తి మేరకు సిఎం రేవంత్‌రెడ్డి ఉద్యోగుల అభ్యున్నతికి సమస్యలను పరిష్కారించేందుకు కృషి చేసినందుకు యూనియన్ అధ్యక్షుడు మొగళ్ళ రాజిరెడ్డి, ఉద్యోగులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు బుధవారం నాడిక్కడ జలమండలిలో పదోన్నతులు చేపట్టిన ఉద్యోగులు, పదవి విరమణ చేసిన ఉద్యోగులు రాజీరెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మన కాంగార్ యూనియన్ విజ్ఞప్తి మేరకు సిఎం రేవంత్‌రెడ్డి జోక్యం చేసుకుని జలమండలి ఎండి అశోక్‌రెడ్డికి ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, దీంతో ఎండి ఉద్యోగులకు పదన్నోతులు, పదవి విరమణ చేసిన ఉద్యోగుల సమస్యలను పరిష్కారించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా పాలనకు జలమండలి ఉద్యోగుల సమస్యలే పరిష్కారమే ఇందుకు నిదర్శనమన్నారు. గత 10 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను ఎండి పరిష్కారించారని, త్వరలో ఉద్యోగులకు 10 లక్షల విలువగల హెల్త్ కార్డులు కూడా రానున్నాయని చెప్పారు. రాజీరెడ్డిని సత్కరించిన వారిలో యూనియన్ నాయకులు సి.హెచ్. సురేష్‌బాబు, కె.రామరాజు, కె.రమణారెడ్డి, రఘునాధ్, నరేందర్, వెంకటసుబ్బయ్య తదితరులు ఉన్నారు.

## బ్రాహ్మణ సమాజానికి అండగా ఉంటా : రామచంద్రరావు



రామచంద్రరావును సత్కరిస్తున్న బ్రాహ్మణ ఐక్యవేదిక అధ్యక్షులు డాక్టర్ ఏ వి ఆర్ మూర్తి

**చిక్కడపల్లి, జూలై 2 ప్రభాతవార్త:** బ్రాహ్మణ సమాజానికి అండగా ఉంటూ వారి ఉన్నతికి తనవంతు కృషి తప్పకుండా చేస్తానని తెలంగాణ రాష్ట్ర బిజెపి నూతన అధ్యక్షుడు, పూర్వ ఎమ్మెల్సీ ఎన్. రామచంద్రరావు అన్నారు. బుధవారం బిజెపి నూతన అధ్యక్షులుగా ఎంపికైన ఎన్.రామచంద్రరావుని బ్రాహ్మణ ఐక్యవేదిక అధ్యక్షులు డాక్టర్ ఏ వి ఆర్ మూర్తి ఆధ్వర్యంలో కలిసి అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏ వి ఆర్ మూర్తి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులుగా ఎంపిక అవడం బ్రాహ్మణులకే కాకుండా యావత్తు తెలంగాణకి సరైన నాయకున్ని అధిష్టానం ఎంపిక చేసిందని, రామచంద్రరావు నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతమై రాష్ట్రంలో అధికారం చేపట్టడానికి కృషి చేస్తుందని ఆశిస్తున్నట్లు మూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ గౌరవాధ్యక్షులు మురుకుంట్ల రాజేశ్వరశర్మ, కార్యనిర్వాహక అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పోపూరి శ్రీనివాస్, ఎం వి సోమేశ్వర్లు మురళి, కృష్ణమాచార్యులు, సురేష్, శిరీష, శైలజ, సురేంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి : ఎమ్మెల్యే ముఠాగోపాల్



రోడ్ల అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్


**చిక్కడపల్లి, జూలై 2 ప్రభాతవార్త:** అడిక్‌మెట్ డివిజన్‌లో రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక దృష్టిని సారిస్తున్నట్లు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. బుధవారం డివిజన్‌లోని అంజయ్యనగర్ బస్తీలో బిఆర్ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి కె.సురేందర్ ఆధ్వర్యంలో రోడ్డు అభివృద్ధి పనులను పరిశీలించారు. డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి తనవంతు కృషి చేస్తానన్నారు. ప్రజలు కూడా అభివృద్ధి కార్యక్రమాల్లో భాగాస్వాములై త్వరితగతిన పూర్తి చేయడానికి సహకరించాలన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు శ్యాంసుందర్, సత్యనారాయణ, అబ్బు, నేత శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మాయ మాటలకు మోసపోయిన తమను సిఎం ఆదుకోవాలి



సమావేశంలో కంపెనీ ఎండి ఫోటో చూపిస్తున్న బాధితులు

**సైఫాబాద్, జులై 2 ప్రభాతవార్త:** పెట్టుబడుల పేరిట ఉభయ తెలుగు రాష్ట్రాలలో అమాయకులను మోసం చేసి కోట్లాది రూపాయలు దోచుకుంటున్న విశాఖపట్నంకు చెందిన కల్లాస్ కెమికల్స్ కంపెనీ ఎండి సూర్యచంద్రకళపై కఠినంగా చర్యలు తీసుకోవాలని బాధితులు సిఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మోసపోయిన చిక్కడపల్లి నివాసి విక్రమ్‌సింగ్, అబిడ్స్ నివాసి హనుమంతరావు మాట్లాడుతూ ఫ్లోర్ కినీంగ్ డిటర్జెంట్ ఉత్పత్తులను తక్కువ ధరకే విక్రయిస్తామని, వాటిని మార్కెట్‌ంగ్ చేస్తామని, ఆన్‌లైన్‌లో సూర్యచంద్రకళ, ఆ కంపెనీ మేనేజర్ ప్రకటన చేశారని చెప్పారు. దీంతో తాము ఎంతో ఆశతో ఆ కంపెనీకి లక్షలాది రూపాయలు చెల్లించామని, తమ లాగే మరో 60 మంది కోట్లాది రూపాయలు చెల్లించారని, కాని వారు చేసిందంత మోసమేనని, మాయ మాయమాటలు చెప్పి తమను దోచుకున్నారని ఆరోపించారు. వారి మాయలపై చిక్కడపల్లి, అబిడ్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని పోలీసులు వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారని వారు తెలిపారు. ఈ మాయగాళ్ళపై సిఎం జోక్యం చేసుకుని కఠినంగా శిక్షించి, తమకు డబ్బులు ఇప్పించాలని వారు విజ్ఞప్తి చేశారు.



రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు తీసుకున్న వివేక్ వెంకట స్వామికి శుభాకాంక్షలు తెలుపుతున్న గండిపేట మండల కాంగ్రెస్ నాయకులు తలారి ప్రేమ్ కుమార్, బోగాల శ్రీనివాస్ తదితరులు.

## అల్కాపూర్ టౌన్‌సిప్‌కు ఆర్టీసి బస్సులు నడపాలని ఎండికి వినతి



మణికొండ అల్కాపూర్ టౌన్‌షిప్‌కు ఆర్టీసి బస్సులు నడపాలని ఆర్టీసి ఎండి సజ్జనార్‌కు వినతిపత్రం ఇస్తున్న ఆల్ కాలనీస్ ఫెడ్రేషన్ సభ్యులు.

**నార్సింగి, జూలై 2 ప్రభాతవార్త :** మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని అల్కాపూర్ టౌన్‌షిప్‌కు ఆర్టీసి బస్సులు నడపాలని కోరుతూ ఆర్టీసి ఎండి సజ్జనార్‌కు ఆల్ కాలనీస్ ఫెడ్రేషన్ ప్రతినిధుల బృందం వినతి పత్రం ఇచ్చింది. ఈ సందర్బంగా అధ్యక్షులు వంశీ మాట్లాడుతూ అల్కాపూర్ టౌన్‌షిప్‌లో వేలాది మంది ప్రజలు ఉన్నారని, ఈ ప్రాంతంలో ఆర్టీసి బస్సులు లేకపోవడం వలన క్యాబ్‌లు, ఆటోలు, సొంత వాహనాలలో ఇతర ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తున్నారని వివరించారు. నిత్యం వేలాది మంది కార్మికులు అల్కాపూర్ కాలనీలో జరుగుతున్న భవన నిర్మాణాల కోసం రాకపోకలు సాగిస్తున్నారన్నారు. ఆర్టీసి బస్సులు ఈ ప్రాంతంలో నడిపితే ఆర్టీసికి గణనీయమైన ఆదాయం వస్తుందని, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలుగుతుందన్నారు. మణికొండ నుంచి శంషాబాద్ విమానాశ్రయానికి, రాయదుర్గం మెట్రో స్టేషన్‌కు, కూకట్‌పల్లి, కాచిగూడ, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లకు ఆర్టీసి బస్సులు నడపాలని ఎం.డి.సజ్జనార్‌ను కోరామన్నారు. వెంటనే ఆయన స్పందిస్తూ ఆర్టీసి సిబ్బందిని అల్కాపూర్ కాలనీకి పంపించి ఏ ఏ రూట్లలో బస్సులు తిప్పాలి? ఎన్ని ట్రిప్పులు తిప్పాలి? అన్న విషయాలను అధ్యయనం చేసి నివేదిక ఇస్తారని, ఆ నివేదికను బట్టి బస్సులు నడిపేందుకు కృషి చేస్తామని హామీనిచ్చారని వివరించారు. ఎండి స్పందన పట్ల మాకు చాలా సంతోషం కలిగిందని, త్వరలోనే ఆర్టీసి బస్సులు నడుస్తాయన్న నమ్మకం మాలో పెరిగిందన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ఆల్ కాలనీస్ ఫెడ్రేషన్ ఉపాధ్యక్షులు రాజశేఖర్, సభ్యులు అవినాష్, మహేందర్‌చారి, చలమారెడ్డి తదితరులు ఉన్నారు.

## రంగస్థల నటుడు దొంతి జంగయ్య గౌడ్‌కు సత్కారం



శయన దృశ్యంలో రసవత్తర ఘట్టం

**చిక్కడపల్లి, జూలై 2 ప్రభాతవార్త:** గత కొన్ని దశాబ్దాలుగా పద్య నాటక రంగానికి నటుడుగా దొంతి జగ్గయ్య గౌడ్ ఎనలేని సేవలందిస్తున్నారని రసమయి సంస్థ అధ్యక్షుడు, కవి డాక్టర్ ఏ.కే.రాము అన్నారు. బుధవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భాషా సంస్కృతిక శాఖ సౌజన్యంతో కల్పన కళానికేతన్ అధ్వర్యంలో, వంశీ కల్చరల్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ సహకారంతో జరిగిన 28వ వార్షికోత్సవ పద్య నాటక ఉత్సవాల్లో భాగంగా ప్రముఖ రంగస్థల నటుడు దొంతి జంగయ్య గౌడక్కు ఆత్మీయ సత్కార సభ జరిగింది. అధ్యక్షత వహించిన ఎం.కే.రాము మాట్లాడుతూ పౌరాణిక పద్య నాటకాలు తెలుగు జాతి కళా సంపద అని, వాటిని కాపాడుకోవాలన్నారు. ఈ సభలో వంశీ రామరాజు, నటులు జొన్న బగడ్డ జగన్మోహన్ రావు, నటుడు దామోదరం నాగేందర్, అరికట్ల వెంకటేష్, న్యాయవాది పొన్నం శ్రీనివాసరావు పాల్గొని నటుడు జంగయ్య గౌడ్ ఉన్నత వ్యక్తిత్వం గురించి మాట్లాడారు. ముందుగా జరిగిన శ్రీ కృష్ణతులాభారం పద్య నాటకంలో చాగంటి సాయి లక్ష్మి, సురధి వెంగమాంయి, మాధవి సర్వేశ్వరరావు, బాబురాజు, మల్లాది భాస్కర్ తమ తమ పాత్రల్లో నటించి పద్య నాటకానికి రక్త కట్టించారు. శ్రీ కృష్ణ రాయబారం పద్య నాటకంలోని శయన దృశ్యాన్ని జన రంజకంగా ప్రదర్శించారు. ఈ పద్య నాటక దృశ్యంలో కిషోర్ కుమార్, శ్రీనివాస్, జంగయ్య గౌడ్ వరుసగా శ్రీకృష్ణుడు, దుర్యోధనుడు, అర్జునుడు పాత్రల్లో జీవించారు. నామా చంద్రబాబునాయుడు పాల్గున్నారు.

## వందశాతం ఫలితాలు వచ్చేలా కృషి చేసిన అధికారిణికి ఘన సన్మానం



పదో తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించిన కిస్మత్‌పూర్ కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ సుజాతను సన్మానిస్తున్న దృశ్యం

**నార్సింగి, జూలై 2 ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం కిస్మత్‌పూర్ గ్రామంలో ఉన్న కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం పదో తరగతి విద్యార్థులు 100.శాతం ఉత్తీర్ణత పొందారు. వందకు వందశాతం ఫలితాలు రావడం వెనుకాల కష్టపడ్డ పాఠశాల ప్రత్యేక అధికారిణి సుజాతను గండిపేట ఎంఇఓ విజయ్ కుమార్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వియజ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో వందశాతం ఫలితాలు సాధించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వం ఇస్తున్న సహకారం, ఉపాధ్యాయుల అంకిత భావం, విద్యార్థులు శ్రద్ధగా చదువుడం వలన వందశాతం ఫలితాలు వచ్చాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నత చదువులు చదివిన అధ్యాపకులు బోధనలు చేస్తుండడం వల్లనే మెరుగైన ఫలితాలు వస్తున్నాయన్నారు. చదువు నేటి సమాజంలో మూడో కన్నువంటిందన్నారు. చదువులేని వాళ్లు హైదరాబాద్ వంటి మహానగరంలో కళ్లున్న అంధులతో సమానమన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటి సాఫల్యతకు నిరంతరం కష్టపడి చదువుకోవాలని సూచించారు. అధ్యాపకులు సైతం అంకిత భావంతో సేవలు అందిస్తుండడం, కార్పోరేట్ స్థాయిలో డిజిటల్ తరగతులు నిర్వహిస్తుండడం వలన మెరుగైన ఫలితాలు వస్తున్నాయని, ఇది శుభ పరిణామమని ఎంఇఓ విజయ్ కుమార్ వివరించారు. ఈ సంవత్సరం కూడా వందశాతం ఫలితాలు సాధించిన పాఠశాలల సంఖ్యను పెంచేందుకు నిరంతరం కష్టపడుతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నిరం జన్, సునీల్ కుమార్, మాంగ్యనాయక్, రత్నారెడ్డి, శివరాం, మాజిద్, మంజుల, ఇందిరా, యశోద, అమృత, అలివేలు, సుదర్శన్, రాఘవేందర్ పాల్గొన్నారు.

# దళిత అస్తిత్వం పై ఇనాక్ సాహితీ ఆలోకనం

**-రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ పూర్వ చైర్మన్ డాక్టర్ అయాచితం శ్రీధర్**

**చిక్కడపల్లి, జూలై 2 ప్రభాతవార్త:** తెలుగు సాహిత్యంలో విమర్శ ప్రక్రియ అంతగా అభివృధి చెందలేదని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ పూర్వ చైర్మన్ డాక్టర్ అయాచితం శ్రీధర్ అన్నారు. బుధవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో అధ్యక్షుడు కళావిఎస్. జనార్దన మూర్తి ఆధ్వర్యంలో శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై గాన సభ నిర్వహణలో జరుగుతున్న ప్రముఖ సాహితీ వేత్త ఆచార్య కొలకలూరి ఇనాక్ సాహితీ సప్తహం లో భాగంగా డాక్టర్ కల్లూరి ఆనందరావు రచించిన ఆలోకనం సాహితీ విమర్శ గ్రంథ ఆవిష్కరణ సభ జరిగింది ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ అయాచితం శ్రీధర్ గ్రంథాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ఆనందరావు తన విమర్శనా గ్రంథం లో దళిత అస్తిత్వం పై ఇనాక్ సాహితీ ఆలోకనం లో తరతరాలుగా బలహీన వర్గాలు ఎదుర్కొంటున్న వివక్షత ను విశదీకరించారు అని చెప్పారు. గ్రంథం లో సగం పైగా వ్యాసాలు ఇనాక్ వివిధ సాహితీ ప్రక్రియల రచనల పై వున్నాయనీ వివరించారు ఇనాక్ సమగ్ర సాహితీ స్వరూపం ను ఆనంద రావు తన అవలోకనం లో విమర్శ ను అర్థవంతంగా చేశారు అని ప్రశంసించారు రచయితను పరిచయం చేసిన విద్యా వేత్త డాక్టర్ నందిరాజు కళ్యాణి మాట్లాడుతూ ఆనంద రావు విమర్శలు సహేతుకం గా ఉంటాయి అని తెలిపారు గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అధ్యక్షత వహించిన సభలో సంగీత గురువు సంయుక్త గాన సభ సంయుక్త కార్యదర్శి చక్రపాణి తదితరులు పాల్గొన్నారు తొలుత సంయుక్త శిష్య బృందం అన్నమయ్య కీర్తనలు మధురం గా ఆలపించారు


## రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి : రాష్ట్ర అధ్యక్షుడు దామోదర్ రెడ్డి



ప్రసంగిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దామోదర్ రెడ్డి

**చిక్కడపల్లి, జూలై 2 ప్రభాతవార్త:** రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దామోదర్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సంఘం కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దామోదర్ రెడ్డి మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికై సబ్ కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ గతంలోనే క్యాబినెట్ ఆమోదం పొందిందని, కానీ ఇంతవరకు అమలు చేయకుండా ఉత్తర్వులు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. ఈనెల చివరి వరకు ఈ స్కీం పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలన్నారు. పిఆర్‌సి కూడా గడువైపోయిందని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి డి సుధాకర్, ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.చంద్రశేఖర్, కోశాధికారి పెంటయ్య, శరత్ బాబు, సీతారామయ్య, శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్, సీతారామయ్య, జి శ్రీనివాస్ రెడ్డి, భాగ్యలక్ష్మి, కార్యదర్శులు ప్రభాకర్, శరత్ బాబు, శ్యామ్ రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు లక్ష్మీనరసింహారావు, శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

## రాంనగర్ శ్రీనల్లపోచమ్మ, ముత్యాలమ్మ, నాగమ్మ దేవాలయం నూతన కమిటీ



**చిక్కడపల్లి, జూలై 2 ప్రభాతవార్త:** అడిక్ మెట్ డివిజన్‌లోని రాంనగర్ శ్రీనల్లపోచమ్మ, ముత్యాలమ్మ, నాగమ్మ దేవాలయం నూతన కమిటీని మంగళవారం ఆలయం ఆవరణలో జరిగిన సర్వసభ్య సమావేశంలో కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ చైర్మన్ గా ఎన్. రాజేశ్వరిగౌడ్, ప్రధాన కార్యదర్శిగా నర్సింగ్ ముదిరాజ్, కార్యనిర్వాహక కార్యదర్శులుగా వి.సత్యనారాయణ, సతీష్‌యాదవ్, సంయుక్త కార్యదర్శులుగా అనూప్‌కుమార్, మీనా, రమేష్ గౌడ్, భానుప్రసాద్, లక్ష్మి, ఉపాధ్యక్షులుగా ఎల్. శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారిగా రవీందర్ యాదవ్, కార్యదర్శులు నర్సింగ్రావు, ఉత్తమ్ ప్రవీణ్ కుమార్, ధర్మేందర్ నియమితులయ్యారు. వీరి పదవి కాలం రెండు సంవత్సరాల పాటు ఉంటుంది. సలహాదారులుగా అడిక్‌మెట్ కార్పొరేటర్ సునీతా ప్రకాష్ గౌడ్, మాజీ కార్పొరేటర్ రావి వెంకటరెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఎం.నాగేష్ ముదిరాజ్, స్థానిక బస్తీ నాయకుడు యు.నర్సింగ్గారావు, జనార్దన్‌రెడ్డి, లక్ష్మణావు, వీరారెడ్డి, జి. నాగులుయాదవ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ చైర్మన్ ఎన్. రాజేశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ రాంనగర్ శ్రీనల్లపోచమ్మ, నాగమ్మ దేవాలయంలో ఈ యేడాది ఆషాఢ మాసం బోనాలను వైభవంగా నిర్వహిస్తామన్నారు. ఆలయ అభివృద్ధితో పాటు బోనాలు ఘనంగా నిర్వహించేందుకు భక్తులు. ప్రజలు సహకరించాలని కోరారు.

## గ్రామస్థాయి అధ్యక్షుల సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి : కూన శ్రీశైలం గౌడ్



జన సమీకరణ సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**జీడిమెట్ల, జులై 2, ప్రభాతవార్త**

గ్రామస్థాయి అధ్యక్షుల సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం సిటి ప్యాలస్, హెచ్ఎఎల్ కాలనీ, గాజుల రామారంలో జరిగిన జన సమీకరణ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, శశికళ యాదవ రెడ్డి, గజ్జెల కాంతం, మిథున్ రెడ్డి, నియోజకవర్గం ఇంచార్జ్, గ్రంధాలయ చైర్మన్, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ జులై 4న లాల్ బహదూర్ స్టేడియంలో జరిగే గ్రామ స్థాయి అధ్యక్షుల సమ్మేళనంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయి అధ్యక్షుల సమ్మేళన సభను విజయవంతం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళ సంఘం నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యుఐ నాయకులు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## విదేశాల్లోనూ గంధర్వగాయకుడు బాలు 79వ జయంతి వేడుకలు



ఎస్పీ బాలుకు పుష్పాంజలితో ఘననివాళులర్పిస్తున్న అకాడమీ కార్యవర్గం శ్రీనివాస్, రాజేశ్వరి, హరి, రాము, రవి, సుజాత తదితరులు

**నాంపల్లి, జూలై 2 ప్రభాతవార్త :** నగరానికి చెందిన ప్రముఖ సాంస్కృతిక సంస్థ ఎస్‌పిబి మ్యూజిక్ అకాడమీ నిర్వహణలో ప్రఖ్యాత గంధర్వగాయకుడు పద్మవిభూషణ్ ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం 79వ జయంతి వేడుకలు అమెరికాలోని న్యూజెర్సీ నగరంలో స్థిరపడిన తెలుగువారు ఘనంగా నిర్వహించారు. 35 మంది వర్ధమాన గాయకులు, 8మంది ప్రవర్ధమాన గాయకులు బాలసుబ్రహ్మణ్యం, ఆయనతో కలిసి పాడిన గాయనీగాయకుల ఆణిముత్యాల్లాంటి పాటలను సుమధురంగా ఆలపించి ఆహుతులకు వీనులవిందుచేసి తెలుగుజాతి గౌరవాన్ని విరాజిల్లింపజేశారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్, ఉపాధ్యక్షురాలు రాజేశ్వరి బుర్ర, ఛైర్మన్ డా. హరి ఎప్పనాపల్లి, సలహాదారులు రాము, డా. రవి, బోర్డు సభ్యురాలు సుజాత, సభ్యులు కుమార్‌రాణి, ప్రమోద్, రమాప్రభ, కుమార్ బుధరాజు, వ్యాఖ్యాతలు బుర్ర రాజీ, మద్దూరి చైతన్య, న్యూజెర్సీ యుటిలిటీస్ కమిషనర్ చివుకుల ఉపేంద్ర, మనటీవి అధినేత శ్రీధర్ తదితరులతో కలిసి ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఘననివాళులర్పించి ప్రసంగిస్తూ సంస్థ లక్ష్యాలను విశదీకరించారు. చివరిగా గాయనీ గాయకులను ఘనంగా సత్కరించారు.

## రాష్ట్రంలో రాబోయేది బిజెపి ప్రభుత్వమే

**-బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావు**



రామచంద్రరావును సత్కరించిన దృశ్యం

**చిక్కడపల్లి, జూలై 2 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఏ ఎన్నికలు వచ్చినా బిజెపి నాయకులు, కార్యకర్తలు అంకితభావంతో, ఐకమత్యంగా కష్టపడి చేయాలని పార్టీ రాష్ట్ర నూతన అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు కోరారు. బుధవారం అడిక్‌మెట్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు పాశం సాయికృష్ణయాదవ్, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రొయ్యూరు శేషసాయి ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులైన ఎన్.రామచంద్రరావును బుధవారం ఘనంగా సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో నగర బిజెపి నాయకులు కౌండిన్య ప్రసాద్, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌బి స్టేడియంలో జరిగే సమ్మేళాన్ని విజయవంతం చేయాలి

**సైఫాబాద్, జులై 2 ప్రభాతవార్త:** జై బాపు, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 4వ తేదీన బషీర్ బాగ్‌లోని ఎల్‌బి స్టేడియంలో జరిగే గ్రామ కమిటీ కాంగ్రెస్ అధ్యక్షుల సమ్మేళానాన్ని విజయవంతం చేయాలని ఐఎన్‌టియుసి రాష్ట్ర కమిటీ కాంగ్రెస్ శ్రేణులకు విజ్ఞప్తి చేసింది. ఐఎన్‌టియుసిలో సేవలు అందిస్తూ గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షులు, పిసిసి నాయకులుగా ఉన్నవారందరూ ఈ సమ్మేళనంలో భారీ ఎత్తున హాజరుకావాలని ఐఎన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షుడు గుంజ శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు బుధవారం నాడిక్కడ ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ సమ్మేళనంలో ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే, టిపిసిసి ఇన్‌చార్జి మినాక్షి నటరాజన్, సిఎం ఎ.రేవంత్‌రెడ్డి, పిసిసి అధ్యక్షుడు బి.మహేష్‌కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొంటారని ఆయన చెప్పారు. ఎస్సీ వర్గీకరణ, సన్న బియ్యం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా వంటి కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను మల్లికార్జున్ ఖర్గే ఈ సమ్మేళనంలో ప్రస్తావించి, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ శ్రేణులకు దిశనిర్ధేశం చేస్తారని, ఆయన తెలిపారు.

## సిగాచి కంపెనీలో దారుణానికి కేంద్రం తీసుకువచ్చిన లేబర్ కోడ్‌లే కారణం

**సైఫాబాద్, జులై 2 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్‌లే సిగాచి కంపెనీలో జరిగిన ప్రమాదానికి కారణమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వి.ఎస్.బోస్ ఆరోపించారు. ఈ ప్రమాదంలో సుమారు 36 మంది కార్మికులు చనిపోగా, అనేక మంది కార్మికులు తీవ్రమైన గాయాలకు గురై అసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రమాదాలకు కారణం ఫ్యాక్టరీల ఇన్‌స్పెక్టర్లు దశల వారిగా ఫ్యాక్టరీని పరిశీలించకపోవడం, ఫ్యాక్టరీ ఇనెస్పెక్టర్లు ఫ్యాక్టరీలకు వెళ్ళి యాజమాన్యాలను వేధించవద్దని ప్రధాని నరేంద్రమోదీ తీసుకువచ్చిన చట్టాలే కారణమన్నారు. ప్రమాదాలకు పూర్తి కారణం 4 లేబర్‌కోడ్‌లేనని వీటిని తీసుకువచ్చిన ప్రధాని నరే oద్రమోదీ భాద్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ఫ్యాక్టరిలో జరిగిన దారుణానికి ప్రథమ దోషి మోదీయేనని, రెండోవ దోషి కంపెనీ యాజమాన్యమేని, దోషులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి

**: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**



సిసి రోడ్డు పనులు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే

**అల్వాల్, జూలై 2 ప్రభాతవార్త:** రాజకీయాలకు అతీతంగా అన్ని ప్రాంతాలు సమగ్రాభివృద్ధికి కట్టుబడి పని చేస్తున్నామని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం వెంకటాపురం డివిజన్ పరిధిలోని సాయి బృందావన్ కాలనీలో 12లక్షలు వ్యయంతో ఏర్పాటు చేయనున్న సిసి రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. అభివృద్ధికి ప్రజలు సహకరిస్తే మరింత వేగంగా సమస్యలు తీరుతాయని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంబిటి మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్ బిఆర్ఎస్ నేతలు అనిల్ కిషోర్, ప్రభాకర్, మోసిన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కారమే ధ్యేయం : కార్పొరేటర్



అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్

**అల్వాల్, జూలై 2 ప్రభాతవార్త:**


ప్రజా సమస్యలను ప్రణాళికాబద్ధంగా పరిష్కరిస్తున్నామని మచ్చబొల్లారం కార్పొరేటర్ జితేందర్‌నాధ్ పేర్కొన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని లాల్‌రెడ్డి నగర్‌లో 9లక్షలు వ్యయంతో ఏర్పాటు చేయనున్న సిసి రోడ్డు పనులను కార్పొరేటర్ ప్రారంభించారు. కాలనీలోని అన్ని రోడ్డులకు త్వరలోనే మోక్షం లభించనున్నదని జితేందర్‌నాధ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, సర్వేశ్ యాదవ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పుప్పాలగూడలో పెయింటర్ దారుణ హత్య

**- పరారైన స్నేహితుడిపై అనుమానం వ్యక్తం చేస్తున్న పోలీసులు**

**నార్సింగి, జూలై 2 ప్రభాతవార్త :** మణికొండ మున్సిపాలిటీ పుప్పాలగూ డ గ్రామ పరిధిలో ఓ పేయింటర్ దారుణ హత్యకు గురయ్యాడు. ఈ విషాదకర సంఘటన నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... పశ్చిమ బెంగాల్ రాష్ట్రం అసన్సోల్ మూల గ్రామానికి చెందిన శివప్రసాద్ కుమారుడు రోషన్‌హెలా(43) పేయింటర్. ఇతడు ఇటీవలనే పుప్పాలగూడ అపర్ణా జెనాన్ లేబర్ కాలనీలో రంజిత్ పండిత్‌తో కలిసి కాంట్రాక్టర్ మురళీధర్ ఆధ్వర్యంలో పేయింటర్‌గా చేరారు. రోషన్, రంజిత్‌లు ఇద్దరూ రూమ్ నెంబర్ ఇ-114లో ఉంటూ పని చేస్తున్నారు. బుధవారం ఉదయం ఎనమిది గంటల సమయంలో ఆర్.ఓ ప్లాంట్ ఆపరేటర్ సోను కుమార్ రోషన్‌హెలా చనిపోయిన విష యంను హెచ్‌ఆర్ పదాల పవన్ కుమార్‌కు తెలిపారు. ఆయన 100.కు ఫోన్ చేసి హత్య జరిగిన విషయంను వివరించారు. సమాచారం అందుకున్న నార్సింగి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృత దేహంను పరిశీలించారు. మృతుడు రోషన్ అని, పేయింటర్‌గా పని చేస్తుంటాడని గుర్తించారు. ఇతడి మెడపై కత్తితో కోసిన ఆనవాళ్ళను పోలీసులు గుర్తించా రు. పెద్ద ఎత్తున రక్తం సంఘటనా స్థలంలో కనిపించింది. ఇది ముమ్మా టికి హత్యనే అని పోలీసులు నిర్ధారించారు. క్లూస్‌టీం, డాగ్ స్క్వాడ్ ఆధారాలను సేకరించారు. రోషన్‌తో పాటు ఒకే గదిలో ఉండే రంజిత్ కనిపించకపోవడంతో పోలీసులు అతడిని అనుమానిస్తూ, ఆయన ఆచూకి నితెలుసుకునే పనిలో పడ్డారు. రంజిత్ పట్టుబడిన తరువాత హత్య ఎందుకు? ఎలా? జరిగిం దో స్పష్టం అవుతుందని పోలీసులు తెలిపారు. ఈ మేరకు మృతదేహంను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని నార్సింగి పోలీసులు వివరించారు.

## హత్యకు పాల్పడిన నిందితులు అరెస్ట్



వివరాలు వెల్లడిస్తున్న బాలానగర్ జోన్ డీసీపీ సురేష్ కుమార్ ఐపీఎస్

**మూసాపేట్ జులై 2,ప్రభాతవార్త**

తమ ప్రాంతంలో రౌడీ షీటర్‌గా పెత్తనం చెలాయిస్తున్న రౌడీని హత మార్చి ఆ స్థానాన్ని తాము సొంతం చేసుకోవాలని ముగ్గురు కలిసి హత్యకు పాల్పడిన ఘటనలో నిందితులను అరెస్ట్ చేసిన కూకట్‌పల్లి పోలీసులు రిమాండుకు తరలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బాలానగర్ జోన్ డీసీపీ సురేష్ కుమార్ వివరాలు వెల్లడిం చారు. బోరబండలో పేరు మోసిన రౌడీ షీటర్ కొడుకు సయ్యద్ షాహిద్ (26) సైతం ఆ ప్రాంతంలో తన తండ్రి స్థానాన్ని భర్తీ చేస్తూ రౌడీ షీటర్ గా కొనసాగుతున్నాడు. షాహిద్‌ను అడ్డు తొలగించి ఆ స్థానంలో తాము నిలవాలని అతని స్నేహితులు ఎండి.సాజిద్ (24), ఎండి.సమీర్ ఖాన్ (25), వై.హనాక్ (25) అలియాస్ మున్నాలు పన్నాగం పన్నారు. పథకం ప్రకారం గత నెల 29వ తేదీన పవన్ అనే స్నేహితుడి జన్మదిన వేడుకల కు కూకట్‌పల్లి ప్రకాష్ నగర్‌లోని ఓ నిర్మానుష్య ప్రదేశంలో నిర్వహించారు. హాజరైన షాహిద్, సాజిద్, మున్నాలు మద్యం సేవించాక, మద్యం మత్తులోకి వెళ్లిన షాహిద్‌పై సాజిద్, మున్నాలు ముందుగా బీర్ బాటిల్‌తో మెడపై పొడిచి, తరువాత బండతో తలపై మోదీ హత్య చేసి, సంఘటన స్థలం నుండి పరారయ్యారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని హత్యకు పాల్పడిన ముగ్గురిని అరెస్ట్ చేసి బుధవారం రిమాండుకి తరలించినట్లు డీసీపీ తెలిపారు. కేసు చేదనలో ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందికి ఆయన అభినందనలు తెలియజేశారు.

## అభివృద్ధిలో అగ్రస్థానం : ఎమ్మెల్యే పద్మారావు గౌడ్



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పద్మారావు గౌడ్

**సికింద్రాబాద్, జూలై 2 ప్రభాతవార్త:**
అభివృద్ధి పథంలో సికింద్రాబాద్ నియోజకవర్గాన్ని అగ్ర స్థానంలో నిలుపుతామని, నిధుల కొరతకు వెనుకాడకుండా ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పిస్తామని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సితాఫల్‌మండీ డివిజన్ పరిధిలో బుధవారం సుమారు రూ.75 లక్షల విలువజేసే వివిధ అభివృద్ధి కార్యక్రమాలను పద్మారావు గౌడ్ ప్రారంభించారు. చిలకలగుడా లోని వెంకటేశ్వర నగర్‌లో రూ.25 లక్షలు, మార్కండేయ నగర్‌లో రూ.28 లక్షలతో రోడ్డు నిర్మాణం పనులు, సితాఫలమండీ మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్‌లో రూ.14 లక్షల ఖర్చుతో మరమ్మత్తు పనులను పద్మారావు గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షా కాలంలో ప్రజలు ఏ ఇబ్బందులు ఎదుర్కోకుండా జాగ్రత్తలు తీసుకున్నామని, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సూచించారు. అధికార యంత్రాంగం వర్షా కాలంలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, స్థానిక కార్పొరేటర్‌లతో సమన్వయం ఏర్పరుచుకోవాలని పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా సూచించారు. కార్పొరేటర్ సామల హేమ మాట్లాడుతూ సితాఫలమండీ డివిజన్‌లో వివిధ అభివృద్ధి పనులను చురుకుగా చేపడుతున్నామని తెలిపారు. బీ.ఆర్.ఎస్. యువ నేత తీగుల్ల రామేశ్వర్ గౌడ్, అధికారులు స్వర్ణలత, కౌశిక్‌లతో పాటు వివిధ విభాగాల అధికారులు, నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎస్‌టిపిని పరిశీలించిన ఎమ్మెల్యే కృష్ణారావు



ఎస్టీపి ప్లాంట్ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కెపిహెచ్‌బి కాలనీ, జులై 2, ప్రభాతవార్త**
బాలాజీ నగర్ డివిజన్‌లో నూతనంగా నిర్మిస్తున్న ఎస్టీపి ప్లాంట్ పనులను బుధవారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పర్యవేక్షించారు. అలాగే అంబేద్కర్ నగర్ కాలనీలో డ్రైనేజీ సమస్యపై కోర్టు అసోసియేషన్ సభ్యులతో చర్చించి సమస్య పరిష్కరించేలా దిశగా సూచనలు చేశారు. ఈ నేపథ్యంలో అధికారులు ఎస్టీపి ప్లాంట్ వద్ద సబ్ స్టేషన్ కొరకు స్థల అనుమతుల కోసం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుని కోరగా పరిశీలించి కచ్చితంగా అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్టీపి ప్లాంట్లు నిర్మాణం పూర్తయితే నియోజకవర్గంలోని మురుగునీటి సమస్యకు పరిష్కారం లభిస్తుందని తద్వారా దోమల బెడద కూడా తగ్గుతుందని అన్నారు. ప్రజల ఆరోగ్యమే పరమావధిగా ఆనాడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్ ఆధ్వర్యంలో కూకట్‌పల్లి నియోజకవర్గంలో వందల కోట్ల రూపాయలతో ఎస్టీపి ప్లాంట్ల నిర్మాణం చేపట్టామని గుర్తు చేశారు. ఇందులో భాగంగానే అవి పూర్తయ్యే దశకు చేరుకున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగడాల బాబురావు, డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం : శీనివాస్ రెడ్డి



పనులను పరిశీలిస్తున్న కొలన్ శ్రీనివాస్ రెడ్డి

**నిజాంపేట్, జులై 2, ప్రభాతవార్త**
ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడి అన్నారు. బుధవారం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్‌లోని ఇంద్రన్న కాలనీ, రాజీవ్ గృహకల్పలో జరుగుతున్న రోడ్లు, డ్రైనేజీల మరమ్మతు పనులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి పరిశీలించి, అనంతరం కాలనీలలో ఉన్న సమస్యలను స్వయంగా పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడి వారితో చర్చించి తగు సలహాలు సూచనలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి, లక్ష్మణ్, రామ చంద్రనాయక్, వెంకట్ రెడ్డి, గాలి నాయుడు, మల్లేష్, గట్టయ్య, శివ నాగరాజు యాదవ్, శ్రీను (ప్లంబర్), శీను, రవి, శ్రీరామ్ రెడ్డి, కురమయ్య, పితాని శ్రీనివాసరావు, మహిపాల్, అంజి, కనకరాజు, రామస్వామి, మోహన్ రెడ్డి, నవ్య, సరిత రెడ్డి, సత్యవతి, ధనలక్ష్మి, విజయలక్ష్మి, సరిత, రాధా, విజయ, లక్ష్మి, మాధవి, ఇంద్ర, ఐమది, జార్జి, చారి, సునీల్, భాష, వెంకట్రావు, ఎల్లయ్య, స్వామి, రాందాసు, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి : ఎమ్మెల్యే శ్రీగణేష్



2వ వార్డు రసూల్‌పురాలో ఓపెన్ నాలా పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్, బోర్డు మెంబర్ బానుక నర్మధ

**కంటోన్మెంట్, జూలై 2 ప్రభాతవార్త:** అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు త్వరిత గతిని పూర్తి చేయాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ సూచించారు. బుధవారం 2వ వార్డు రసూల్‌పుర హాకీ గ్రౌండ్ సమీపంలో రూ.25 లక్షల వ్యయంతో చేపట్టనున్న ఓపెన్ నాలా నిర్మాణం పనులను కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ బానుక నర్మధ మల్లికార్జున్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైన దృశ్య కాలనీవాసులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా పనులను వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు సదాకేశవరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్యామ్‌సన్ రాజు, షేక్ నయీం, బిజెపి నాయకులు ఎం.శ్రావన్, అశోక్, శ్రీశైలం, శ్యామ్, శివ, నాగేశ్, చిట్టిబాబు, చంటీ తదితరులు పాల్గొన్నారు.

## కనుమరుగవుతున్న వందల కోట్ల రూపాయల ఆర్టీసి స్థలాలు

**కంటోన్మెంట్, జూలై 2 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసి) క్వార్టర్స్ శిథిలావస్థలో చేరడంతో పాటు కొన్ని స్థలాలు అక్రమణకు గురౌతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు తలెత్తుతున్నాయి. సికింద్రాబాద్ మెట్టుగూడలోని రైల్వే ఆసుపత్రికి వెళ్లే ప్రధాన రోడ్డు మార్గంలో ఆర్టీసి ప్రాజెక్ట్ ఆఫీస్ పేరుతో క్వార్టర్ నెం 450, 451, 452లు మూడు అఫీసర్స్ క్వార్టర్స్ ఖాళీ ఉండగా అందులో 450 క్వార్టర్‌లో సీతాఫల్ మండికి ప్రాంతానికి చెందిన ఆర్యోగ కేంద్రం కొనసాగుతుంది. అదే విధంగా తార్నాక నుంచి మెట్టుగూడ వైపు వస్తుండగా అతి పెద్ద ఆర్టీసి క్వార్టర్స్‌లో ఇంతకు ముందు విజిలెన్స్ డైరెక్టర్‌గా పనిచేసిన ఐపిఎస్ ఉన్నతాధికారి డాక్టర్ సంగ్రామ్ సింగ్‌పాటిల్ ప్రస్తుతం నివాసం ఉంటున్నారు. అదే విధంగా దాని పక్కనే మరో రెండు సర్వేంట్ క్వార్టర్స్ కూడా శిథిలావస్థకు చేరాయి. చిలుకల గూడ రైల్వే క్వార్టర్స్‌లోని కొన్ని ఆర్టీసి క్వార్టర్స్ ఉన్నప్పటికి అవి ప్రస్తుతం కనిపించకుండా పోయావి. అదే విధంగా కాచిగూడ రైల్వే స్టేషన్ సమీపంలో 80 ఆర్టీసి క్వార్టర్స్‌లు, 3 ఎకరాల ఖాళీ స్థలంలో షెటర్స్ నిరుపయోగకరంగా ఉన్నాయి. అదే విధంగా ముషీరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఉన్న ఆర్టీసి స్థలాలు, క్వార్టర్స్ నిరుపయోగకరంగా ఉన్నాయి. ఇప్పటికైనా ఆర్టీసి ఉన్నతాధికారులు స్పందించి వందల కోట్లా రూపాయల విలువ చేసే ఆర్టీసి స్థలాలు, క్వార్టర్స్‌లను పరిరక్షించేందుకు ప్రత్యేక చొరవ తీసుకోవాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.




నిరుపయోగకరంగా ఉన్న ఆర్టీసి ఆఫీసర్స్ క్వార్టర్స్

## విద్యార్థుల ఫీజు రియంబర్స్‌మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలి

- బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య
-సిఎం రేవంత్‌రెడ్డి, ఉన్నత విద్యా మండలి చైర్మన్‌లకు లేఖ

**హైదరాబాద్, జూలై 2 ప్రభాతవార్త :** ప్రభుత్వ జీవోకు విరుద్ధంగా కొన్ని కళాశాలలు బిసి, ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల నుంచి బలవంతంగా ఫీజులు వసూలు చేస్తున్నారని, ఇలాంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ సీఎం రేవంత్‌రెడ్డి, ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకృష్ణారెడ్డిలకు బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య లేఖ రాశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని కళాశాలలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.6. వేల కోట్ల వరకు ఫీజు బకాయిలు ఉన్నవని, వీటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫీజుల బకాయిలు సర్కారు ఇవ్వకపోవడం వల్లనే కళాశాలలు పేద విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. దోస్తు ద్వారా సెలెక్ట్ అయిన విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేయకూడదని జీవో తెలుపుతున్నా కళాశాలల యాజమాన్యాలు లెక్క చేయడం లేదన్నారు. పేద విద్యార్థుల పెద్ద చదువులు చదువాలని అనేక ఉద్యమాలు చేసి ఫీజు రియంబర్స్‌మెంట్ పతకంను అమలు చేయించామని, దీని ద్వారా లక్షలాది మంది బిసి, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు బాగుపడ్డారన్నారు. ఇప్పుడు సవ్యంగా ఈ పతకం అమలు చేయకపోవడం వలన చాలా మంది విద్యార్థులు మళ్లీ మధ్యలోనే ఉన్నత చదువులను మానుకొని కూలీలుగా మారే ప్రమాదం ఏర్పడుతుందన్నారు. ఇది చాలా బాధాకరమైన విషయమని, ఇప్పటికైనా సర్కారు వెంటనే స్పందించి ఫీజు రియంబర్స్‌మెంట్ నిదులను వెంటనే విడుదల చేయాలని, విద్యార్థుల నుంచి బలవంతంగా ఫీజులు వసూలు చేసే కళాశాలలపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆర్.కృష్ణయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

### మెదక్ ఎంపీ రఘునందన్‌ని పరామర్శించిన రాజేశ్వరరావు



రఘునందన్ రావుని పరామర్శిస్తున్న వడ్డేపల్లి రాజేశ్వరరావు, మందకృష్ణ మాదిగ


**కెపిహెచ్‌బి కాలనీ, జులై 2, ప్రభాతవార్త**
కుడి కాలికి శస్త్ర చికిత్స నిమిత్తం యశోద ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్న మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావుని బుధవారం కూకట్‌పల్లికి చెందిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిని సందర్శించి మర్యాదపూర్వకంగా ఆసుపత్రిలో కలిసి పరామర్శించారు. అనంతరం ఆరోగ్య విషయాలను తెలుసుకొని పార్టీ విషయాలపై చర్చించారు. వడ్డేపల్లి రాజేశ్వరరావుతో పాటు మందకృష్ణ మాదిగ తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

### నల్లపోచమ్మ, ముత్యాలమ్మ దేవాలయాన్ని సందర్శించిన ఎర్రబెల్లి సతీష్ రావు



**కెపిహెచ్‌బి కాలనీ, జులై 2, ప్రభాతవార్త**
ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండలోని ఎన్టీఆర్ నగర్‌లో జులై 2003లో శ్రీ నల్లపోచమ్మ, ముత్యాలమ్మ దేవాలయాన్ని నిర్మించారు. తిరిగి దాన్ని ఎన్టీఆర్ నగర్ యువత ఆధ్వర్యంలో పునరుద్ధరణ నిర్మాణం చేస్తున్న ఆలయాన్ని బుధవారం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మల్లేష్, నాగరాజు, రామకృష్ణ, శివ, ఉమేష్, రాజు, మహేష్, కలిమ్ తదితరులు పాల్గొన్నారు.

### రైల్వే మజ్దూర్ యూనియన్ కార్యదర్శిగా శంకర్ రావ్



**కంటోన్మెంట్, జూలై 2 ప్రభాతవార్త:**
దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ నూతన ప్రధాన కార్యదర్శిగా చోడవరపు శంకర్ రావ్ ఏక గ్రీవంగా ఎన్నికైనట్లు ఆల్ ఇండియా రైల్వే మెన్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శివ గోపాల్ మిశ్రా తెలిపారు. ఆయన ఏక గ్రీవంగా ఎన్నికైనందు వల్ల బుధవారం సికింద్రాబాద్ జోనల్ కార్యాలయంలో జోనల్ కోశాధికారి సరోజిని రెడ్డి, సికింద్రాబాద్ డివిజన్ కార్యదర్శి రవిందర్, అధ్యక్షులు ఖాజా బాబా, సీఎస్ఎస్ అధ్యక్షులు చిలుక నస్వామి, కోశాధికారి నరిసింహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### అమ్మవారి ఘటానికి పూజలు చేసిన కాంగ్రెస్ నేతలు



రెజిమెంటల్ బజార్ ఘటం ఊరేగింపులో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు ముప్పిడి మధుకర్, సంతోష్ యాదవ్, బద్రి, గణేష్ దేవాలయం చైర్మన్ అరవింద్ యాదవ్

**అడ్డగుట్ట, జూలై 2 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాలి జాతర మహోత్సవాలను పురస్కరించుకొని కాంగ్రెస్ నేత రామోహన్ ఆధ్వర్యంలో మంగళవారం రెజిమెంటల్ బజార్‌లోని శ్రీ అంగాల పరమేశ్వర దేవాలయం వద్ద నిర్వహించిన ప్రత్యేక పూజలు, ఘటాల ఊరేగింపులో సికింద్రాబాద్ గణేష్ టెంపుల్ దేవాలయం చైర్మన్ అరవింద్ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నేతలు ముప్పిడి మధుకర్, చిర్రబోయిన సంతోష్ యాదవ్, సి.బద్రినాథ్ యాదవ్, శ్రీనాథ్, శేఖర్ ముదిరాజ్, బాస్కర్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ముగిసిన డక్కన్‌క్లబ్ ఎన్నికలు

**అడ్డగుట్ట, జూలై 2 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఈస్ట్ మారేడ్‌పల్లిలో ప్రసిద్ధిగాంచిన డక్కన్‌క్లబ్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఉపాధ్యక్షులుగా పి.విక్రమ్, కార్యదర్శిగా పి.వసంత్, కార్యవర్గ సభ్యులుగా మధు, డాక్టర్ నరసయ్య, పి.పిట్ల నాగేశ్, గొల్లి శ్యామ్‌లు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు వెంకటేశ్వర్, జి.ఉమాకాంత్, పద్మారావ్‌లు తెలిపారు. డక్కన్ క్లబ్ ఎన్నికల్లో విజయం సాధించిన కార్యవర్గాన్ని క్లబ్ సభ్యుడు చింతపండు మల్లేశ్, అభినందనలు తెలిపారు.

### 3 నుంచి పాండు రంగ విఠలేశ్వర ఆలయంలో బ్రహ్మోత్సవాలు : చైర్మన్ అల్లాడి గౌరి శంకర్



ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న ఆలయ చైర్మన్ అల్లాడి గౌరి శంకర్

**అడ్డగుట్ట, జూలై 2 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ రెజిమెంటల్ బజార్‌లో ప్రసిద్ధిగాంచిన శ్రీ పాదురంగ విఠలేశ్వర వెంకటాద్రి స్వామి దేవాలయంలో గురువారం నుంచి ఈ నెల 7వ తేదీ వరకు బ్రహ్మోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు ఆలయ చైర్మన్ అల్లాడి గౌరి శంకర్, తెలిపారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవ వేడుకలకు హాజరు కావాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్‌కు ఆలయ చైర్మన్ అల్లాడి గౌరి శంకర్, ఈటసత్య నారాయణలు శుక్రవారం ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు నందికంటి రవి, కె.శ్రీనివాస్, వీరేశ్, పరమేశ్వరీ, ఎక్స్ఆఫిసియో మెంబర్ రాజగోపాల్ చారిలు పాల్గొన్నారు.

## ప్రజాదర్బారులో అందిన ఫిర్యాదులను పరిష్కరించాలి

టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు సాయిబాబా

**ముషీరాబాద్, జూలై 2, ప్రభాతవార్త:** ప్రజాదర్బారులో ప్రజల నుండి అందిన ఫిర్యాదులపై ప్రభుత్వం స్పందించి, తక్షణమే ప్రజల సమస్యలను పరిష్కరించాలని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా డిమాండ్ చేశారు. బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశతో ఓట్లు వేసి, గెలిపించిన ప్రజలకు భంగపాటు తప్పలేదని అన్నారు. అధికారంలోకి వచ్చి, ఏడాదిన్నర దాటిపోయినా, ప్రజా దర్బారు పేరుతో జ్యోతిరావు పూలే భవన్‌లో స్వీకరిస్తున్న ఫిర్యాదులకు అతీగతీ లేకుండా పోయిందని ఆరోపించారు. ఎంతసేపు ఇందిరమ్మ ఇళ్లను తమ పార్టీ వారికి ఎలా అందచేద్దామా అనే ఆలోచన తప్ప ప్రజల సంక్షేమం పట్టించుకోవటం లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రజల సంక్షేమం సంక్షోభంలోకి నెట్టివేయబడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అన్నపూర్ణ క్యాంటిన్ల పేరును ఇందిరమ్మ క్యాంటిన్లుగా మార్చే దానిపై ఉన్న శ్రద్ధ ప్రజలపై లేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, ప్రజల సంక్షేమం, ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు.

### నేడు పలు ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**దుండిగల్, జులై 2, ప్రభాతవార్త :** బహదూర్‌పల్లి సబ్ స్టేషన్‌లోని పరిధిలోని పలు ఫీడర్లలో నేడు ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు 11కేవీ లక్ష్మీనగర్ ఫీడర్, 11కేవీ కట్ట మైసమ్మ ఫీడర్, 11కేవీ ఐడిఏ 2 ఫీడర్, 11కేవీ గౌరీ ఆశ్రమం ఫీడర్, 11కేవీ ఐడిఏ బహదూర్‌పల్లి ఫీడర్, 11కేవీ ఇందిరమ్మ ఫీడర్, 11కేవీ వెంకట ప్రణీత్ ఫ్లోరా ఫీడర్‌లలోని సూరారం గ్రామం, లక్ష్మీనగర్, అయ్యప్ప సొసైటీ, విశ్వకర్మ కాలనీ, సాయినాథ్ సొసైటీ, జ్యోతి మిల్క్ ఇండస్ట్రియల్ ఏరియా, బహదూర్‌పల్లి గ్రామం, బహదూర్‌పల్లి డబుల్ బెడ్ రూమ్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని బౌరంపేట్ ఏఈ బి.సాయి కిరణ్ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

**బహదూర్‌పల్లి పరిధిలో...**
బహదూర్‌పల్లి సబ్ స్టేషన్ 11కేవీ కట్టా మైసమ్మ ఫీడర్, 11కేవీ ఇందిరమ్మ ఫీడర్‌లలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు సూరారం ఎక్స్ రోడ్, మల్లా రెడ్డి హాస్పిటల్, సాగర్ హోటల్, సూరారం కాలనీ, సిద్ధి వినాయక్ నగర్, భవానీ నగర్, బహదూర్‌పల్లి గ్రామం, ప్రిమార్క్ అపార్ట్‌మెంట్లు, కేఎన్ఆర్ హోమ్స్, బహదూర్‌పల్లి మెయిన్ రోడ్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని, వినియోగదారులు సహకరించాల ని బౌరంపేట్ ఏఈ బి.సాయి కిరణ్ ఓ ప్రకటన ద్వారా కోరారు.

## శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి జాతరకు అన్ని ఏర్పాట్లు చేయాలి

-పోచంపల్లి పట్టు వస్త్రాల నేత పనులను మగ్గంపై ప్రారంభించిన ఎమ్మెల్యే తలసాని



,శ్రీ ఉజ్జయినీ మహాకాళీ ఆలయం పోచంపల్లి పట్టు వస్త్రాల నేత పనులను మగ్గంపై ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తలసాని.

**బేగంపేట జులై 2, ప్రభాతవార్త**
సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆషాడ బోనాల జాతరకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. బుధవారం సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయ ప్రాంగణంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో అమ్మ వారికి సమర్పించనున్న పోచంపల్లి పట్టు వస్త్రాలను మగ్గంపై నేత పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన నేత కార్మికులు, అఖిల భారత చేనేత కళా వైభవం ప్రతినిధులను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం బల్కంపేట ఎల్లమ్మ తల్లి కళ్యాణం సందర్భంగా మహంకాళీ జాతర సందర్భంగా ఆలయ ఆవరణలోనే నిష్టతో పోచంపల్లి పట్టు వస్త్రాలను మగ్గంపై నేసి అమ్మ వారికి అందిస్తూ వస్తున్నారని తెలిపారు. ఇవే కాకుండా భద్రాచలం రాముల వారి కళ్యాణానికి కూడా వస్త్రాలను సమర్పిస్తున్న ఛైర్మన్ జయరాజ్, ఇతర సభ్యులను ప్రశంసించారు. మహంకాళీ జాతర అంటే ఎంతో గొప్పగా నిర్వహించే పండుగ అన్నారు. ఈ నెల 13వ తేదీన జరిగే మహంకాళీ జాతర సందర్భంగా అమ్మ వారి దర్శనం కోసం వివిధ ప్రాంతాల నుంచి లక్షలాది మంది భక్తులు వస్తారని, వారు ఎలాంటి ఇబ్బందులకు గురి కాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. తెల్లవారు ఝామున 3గంటల నుంచే అమ్మ వారికి బోనాలు సమర్పించుకుంటారని చెప్పారు. అమ్మ వారిని దర్శించుకుని ఆమె ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. బల్కంపేట ఎల్లమ్మ అమ్మ వారి కళ్యాణం కూడా ప్రశాంతంగా, వైభవంగా జరిగిందని తెలిపారు. 10సంవత్సరాల పాటు తాను కష్టపడి చేసిన ఏర్పాట్లు, ప్రయత్నాల ఫలితంగా బల్కంపేట ఎల్లమ్మ అమ్మ వారి కళ్యాణం ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరిగిందని చెప్పారు. ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్లు అత్తెల్లి మల్లిఖార్జున్ గౌడ్, అరుణాగౌడ్, పద్మారావు నగర్ ఇంచార్జి గుర్రం పవన్‌కుమార్ గౌడ్, నాయకులు కిషోర్, ఆంజనేయులు, నాగులు, కోటేశ్వరగౌడ్, చంద్రప్రకాష్, అరుణ్‌భట్, జయరాజ్, రాఘవేంద్ర, విశ్వనాథం, సునీత, రూప పాల్గొన్నారు.

## బహిరంగ సభను విజయవంతం చేయాలి : ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

-సమావేశంలో పాల్గొన్న చల్లా నర్సింహా రెడ్డి, ఎమ్మెల్యే పర్ణికా రెడ్డి, బొంతు రామ్మోహన్



**అత్తాపూర్ జూలై 2, ప్రభాతవార్త :** ఈనెల 4వ తేదిన ఎల్బి స్టేడియంలో నిర్వహించే కాంగ్రెస్ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అనేక అభివృద్ధి పనులు చేపడుతుందని సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర అభివృద్ధి పథంలో సాగుతుందని పేర్కొన్నారు. బుధవారం మైలార్‌దేవ్‌పల్లి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నివాసంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహా రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశం నిర్వహించారు. జూలై 4న ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హైదరాబాద్ పర్యటన సందర్భంగా లాల్ బహదూర్ స్టేడియంలో గ్రామ స్థాయి అధ్యక్షుల సమ్మేళనం నిర్వహించనున్నట్లు తెలిపారు. "జై బాపు, జై భీమ్, జై సంవిధానం కార్యక్రమంలో భాగంగా ఈ సమ్మేళనం ఎంతో ప్రాధాన్యత అన్ని పేర్కొన్నారు. రాజ్యాంగ పరిరక్షణకు సమ ర్పితంగా సాగుతున్న "జై సంవిధాన్" కార్యక్రమం తెలంగాణలో విజయం వైపు కొనసాగుతోందని వివరించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం ముఖ్య నాయకులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి, చేవెళ్ల పార్లమెంటు ఇంచార్జ్ ఎమ్మెల్యే పర్ణికా రెడ్డి,, టిపిసిసి ఉపాధ్యక్షులు బొంతు రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## నజ్దిక్ సింగారంలో సిసి కెమెరాలు ఏర్పాటు



నజ్దిక్ సింగారం లో సీసీ కెమెరాలు ప్రారంభిస్తున్న ఏసిపి, సీఐ, ఎస్ఐ గ్రామస్తులు

**యాచారం, జులై 2, ప్రభాతవార్త :**
యాచారం మండల పరిధిలోని నజ్దిక్ సింగారం గ్రామంలో సీసీ కెమెరాలు బుధవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇబ్రహీంపట్నం ఎసిపి కేవీపీ రాజు, యాచారం ఇన్స్పెక్టర్ నందీశ్వర్ రెడ్డి హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల దొంగతనాలు, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్న వారిని తొందరగ గుర్తించే అవకాశం ఉంటుందని తద్వారా నేరాలు తగ్గుతాయని అన్నారు, గ్రామాలలో యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా సమాజ హిత కార్యక్రమాలలో పాల్గొనాల్సిందిగా సూచన చేశారు. ఆదిరెడ్డి హరీష్ రెడ్డి, హర్షద్ సహకారంతో గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ వన్నవాడ అరుణ పాండురంగా రెడ్డి, చైతన్య యూత్ క్లబ్ అధ్యక్షులు వన్నవాడ రవీందర్ రెడ్డి , యువ నాయకులు కడారి శ్రీశైలం , ఆనంద్ శర్మ , రాఘవేందర్ రెడ్డి , శివ , ప్రకాష్ , మాధవ్ , చంద్రకాంత్, బాలాకుమార్, గ్రామ యువజన సంఘాల నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పరిరక్షించాలి

-జిల్లా పంచాయతీ అధికారి జయసుధ



**చౌడాపూర్ జులై 2 ప్రభాతవార్త**
మండల పరిధిలోని పలు గ్రామాలలో బుధవారం జిల్లా పంచాయతీ అధికారి జయసుధ పర్యటించారు.. ఈ సందర్భంగా చౌడాపూర్ , మక్త వెంకటాపూర్ గ్రామపంచాయతీలను సందర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు.. గ్రామపంచాయతీ పరిధిలో రికార్డులను పరిశీలించిన అనంతరం గ్రామాల్లోని పారిశుధ్య పనులు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు. పంచాయితి పరిధికి కేటాయించిన వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు పెంచే కార్యక్రమాన్ని త్వరగా పూర్తి చేయాలని, పచ్చదనం పారిశుధ్యం పై శ్రద్ధ చూపాలని పంచాయితి కార్యదర్శులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ సోమలింగం, సూపరిండెంట్ రమేష్, ఇన్చార్జ్ ఎంపిఓ రాజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## విహారయాత్ర కోసం ప్రత్యేక బస్సులు

**పరిగి జులై2 ప్రభాతవార్త :** టీజీఎస్ఆర్టిసి పరిగి డిపో నుండి పరిగి పరిసర ప్రాంత ప్రజలకు విహారయాత్ర కోసం ప్రత్యేక బస్సులను నడపడానికి నిర్ణయించారు . ఇందుకోసం ప్రత్యేక టూర్ ప్యాకేజీలను రూపొందించారు. గత వారం పరిగి నుండి వేములవాడ వెళ్లిన భక్తులు రెండు రోజుల ప్రయాణంలో పుణ్యక్షేత్రాలను దర్శించుకుని క్షేమంగా తిరిగి రావడం జరిగిందన్నారు. పరిగి నుండి యాదగిరిగుట్ట, హైదరాబాద్ మీదగా కోలనుపాక లోని శ్వేతేశ్వర్ దేవాలయం, యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవాలయం, స్వర్ణ గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాలకు బస్సులు నడుపుతున్నామని, మరిన్ని వివరాలకు 9440313917 9490215648, 7569065644 నెంబర్లను సంప్రదించాలని డిపో మేనేజర్ తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్ల ప్రొసిడింగ్ అందజేత



**పరిగి జులై 4 ప్రతవార్త** అన్ని వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని , పరిగి ఎమ్మెల్యే రామ్ మోహన్ రెడ్డి ఆదేశాలతో 14 వ వార్డు ఇంచార్జి సయ్యద్ సర్వర్ అహ్మద్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. పరిగి మున్సిపాలిటీకి చెందిన లబ్ధిదారులకి ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్‌లను మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ అయ్యూబ్ అందించారు.. ఈ కార్యక్రమంలో అక్బర్ హుస్సేన్, ఖదీర్, కుదుముల వెంకటేష్, ప్రసాద్, హమీదు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## పనుల నాణ్యత విషయంలో ప్రజలు చూసుకోవాలి : ఎమ్మెల్యే రాజాసింగ్

**గోషామహల్, జూలై 2ప్రభాతవార్త :**
ప్రజా సమస్యలను పరిష్కరిం చేందుకు గాను తన శక్తి వంచ న లేకుండాపాటు పడుతున్నట్లు గోషామహల్ నియోజకవర్గం బిజెపి శాసనసభ్యులు టి.రాజా సింగ్ అన్నారు. బుధవారం జాంబాగ్ డివిజన్‌లో సుమారు 51లక్షలపైగా వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులకు ఆయన స్థానిక కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్‌తో కలిసి ప్రారం భించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని ఎస్.డి నగర్, టెంపుల్, నాంపల్లి, పటేల్‌నగర్, పూసలబస్తీలలో 51లక్షల వ్యయంతో చేపట్టిన సిసిరోడ్డు అభివృద్ధి పనులను చేపట్టేందుకు పనులను ప్రారంభిం చారు. జాంబాగ్ డివిజన్ బిజెపి కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్ మాట్లాడుతూ ప్రజల కు అను నిత్యం అందుబాటులో ఉంటూ రోడ్డు, విద్యుత్ దీపాలు, మంచినీటి పైపులైన్, సివరేజ్‌పైపులైన్ పనులను ఎమ్మెల్యే సహకారంతో చేయిండం జరుగుతుందన్నారు. బిజెపి నాయకులు రఘు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలి



సమావేశంలో పాల్గొన్న నాయకులు

**నవాబుపేట, జూలై2, ప్రభాతవార్త:** ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు పద్మశ్రీ మంద కృష్ణమాదిగ తదితరులు ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి ఈనెల7తో 30 ఏళ్ళ నిండిన నేపథ్యంలో ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని రాష్ట్ర నాయకుడు వికారాబాద్ ఇంచార్జీ గట్టెగళ్ళ ప్రశాంత్ అన్నారు. ఆవిర్భావ దినోత్సవాల నిర్వహణలో భాగంగా మండల నాయకులతో ఆయన భేటీఅయ్యారు. ఈ సంరద్భంగా ఆయన మాట్లాడుతూ ఇదివరకు జరుపున్న ఆవిర్భావ దినోత్సవానికిభిన్నంగా ఈ సారి ఆవిర్భావ దినోత్సవం నిర్వహించాలని పిలుపు నిచ్చారు. 30 ఏళ్ళ సుదీర్ఘ పోరాట ఫలితాలను సాధించుకున్న తరుణంలో జరుపుకునే 30 ఏళ్ళ పండగని సంబురాలు అంబరాన్ని అంటాలని ఆయన అన్నారు. ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండాను ఎగురవేయాలని సూచించారు. అనంతరం మండల కేంద్రంలో అన్ని గ్రామాల కమిటీలు, సీనియర్ నాయకులు, అభిమానుల సమక్షంలో జెండాను ఎగురవేయాలని ఆయన పిలుపు నిచ్చారు. వర్గీకరణకు అనుకూలించిన సంబ్బంద వర్గాలను ఈ ఉత్సవాల్లో భాగస్వాములను చేయాలని అన్నారు. ఎమ్మార్పీఎస్ ఒక్క వర్గీకరణకే పరిమితం కాకుండా ప్రత్యేక ప్రతిభావంతుల హక్కులకోసం, ఆరోగ్యశ్రీ ఆవిర్భావం కోసం, రెషన్ బియ్య కోటా పెంపుకోసం, తదితర సామాజిక అంశాలపై పోరాటం చేసి విజయాలను ఖాతాలో వేసుకునన్న ఘనతను కూడా చాటాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చంద్రశేఖర్, పరమానందం, రత్నం, చంద్రం, జిల్లా నాయకుడు గుట్టకింది రవికుమార్, మండల ప్రత్యేక ఇంచార్జీ సుభాష్, మండల అధ్యక్షుడు దాసరి సుధాకర్, సీనియర్ నాయకుడు పూడురు ఇంచార్జీ కృష్ణ నాయకుడు బద్రి తదితరులు పాల్గొన్నారు.

## బోరు మోటర్‌కు మరమ్మత్తులు



**కోట్‌పల్లి, జూలై2, ప్రభాతవార్త:** కోట్‌పల్లి మండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామంలో బోర్ మోటర్ గత మూడు రోజుల కిందట రిపేర్ కావడంతో వెంటనే పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి బోర్ మోటర్‌కు మరమ్మత్తులు చేయించి బిగించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ. గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకొస్తే సమస్యలు పరిష్కరిస్తామన్నారు. వర్షాకాలంలో గ్రామస్థులు రోగాలు రాకుండా మంచినీటిని వేడి చేసి తాగలన్నారు. వచ్చేది సీజనల్ వ్యాధులు వస్తాయని ముందస్తు తగ్గు జాగ్రత్తలు పాటిస్తే రోగాలు దరిచేరవన్నారు. కారబార్ అశోక్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ నాయకుడి ఇంటికి మాజీ హోంమంత్రి మమమూద్ అలీ



**షాద్‌నగర్, ప్రభాతవార్త, జూలై2:** షాద్‌నగర్ పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు అంజద్ గోరి గృహానికి మాజీ హోంమంత్రి మహమూద్ అలీ బుధవారం వచ్చారు. ఇటీవల జరిగిన అంజద్ గోరి కుమారుడి వివాహానికి మాజీ మంత్రి రావాల్సి ఉండగా ఆయన రాలేకపోయారు. ఈ సందర్భంగా అంజద్ గోరి కుటుంబ సభ్యులను ఆయన ప్రత్యేకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా సమకాలీన రాజకీయాల గురించి, ప్రస్తుత రాజకీయ పోకడలు తదితర అంశాలపై సరదాగా మాట్లాడారు. అంజద్ గోరి తనకు ఎంతో ఆత్మీయుడని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం అంజద్ గోరి మాట్లాడుతూ మాజీ మంత్రి మహమూద్ అలీ తన కుమారుడి వివాహానికి రాలేకపోవడంతో ఇలా ప్రత్యేకంగా ఇంటికి వచి కలుసుకోవడంచాలాసంతోషంగా ఉందన్నారు. నవాజ్ గోరి, షాకీర్, హఫీజ్, హరున్‌షబ్బీర్, జహంగీర్, మహ్మద్ మెహరాజ్ గోరి పాల్గొన్నారు.

## ఖర్గే సభను విజయవంతం చేయాలి

### పిసిసి సభ్యుడు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్



**కడ్తాల్, జూలై2, ప్రభాతవార్త:** జై బాపు, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమంలోభాగంగా, ఈనెల4న హైదరాబాద్ లో ఎల్బీ స్టేడియంలో నిర్వహించనున్న గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుల సమ్మేళనానికి అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే హాజరుకానున్నారు ఈ సభకు గ్రామస్థాయి నుండి కాంగ్రెస్ శ్రేణులు తరలివచ్చి సభను జయప్రదం చేయాలని పిసిసి సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి నేనావత్ భీక్య నాయక్ మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ, రాష్ట్రంలో గ్రామ స్థాయి నుండి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికిసభనునిర్వహించడంజరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షులతో ఖర్గే మాట్లాడటం జరుగుతుందని, ఇదీ చరిత్రలో ఒక గొప్ప సమావేశమని వారు పేర్కొన్నారు. సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేశ్, నాయకులు జహంగీర్ బాబా, శంకర్, జగన్, రామకృష్ణ, యాదయ్యగౌడ్, రాజేందర్, శేఖర్ గౌడ్

### దేవాలయ నిర్మాణ పనులను పరిశీలించిన మాజీ ఎంపిపి

**నందిగామజూలై2 ప్రభాతవార్త:** వేగూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ దేవాలయ నిర్మాణ పనులను బుధవారం ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులను వేగవంతం చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నరేందర్, యాదగిరి గ్రామ యువకులు తదితరులు ఉన్నారు.

### రాజేష్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జులై2 :** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగిగా, మంచి వ్యక్తిగా అందరి అభిమానాన్ని పొందిన వ్యక్తి దివంగత నులి నరసింహ్మారావు అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం పట్టణంలోని రెడ్డి భవన్‌లో నిర్వహించిన జర్నలిస్టు రాజేష్ తండ్రి నులి నరసింహ్మారావు దశదిన కర్మ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై రాజేష్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా సీనియర్ జర్నలిస్టు కేపీ స్థానిక జర్నలిస్టులతో కలిసి నరసింహ్మారావు దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. నాయకులుదామోదర్ రెడ్డి, లింగారెడ్డిగూడ అశోక్, రాజేందర్ రెడ్డి, జర్నలిస్టు ఫెడరేషన్ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## యుజన సంఘం భవనం అద్దె నిధుల ఏమవుతున్నాయి?

**నవాబుపేట జూలై2, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పులుమామిడి నెహ్రూ యువజన సంఘం దాదాపుగా 40 సంత్సరాల క్రితం ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో అప్పటి నుండి ఇప్పటి వరకు ఒకే కార్యవర్గం కొనసాగుతున్నది. నాటియువకులునేడువయోజనులైనా కార్యావర్గాన్ని మార్చకుండా కొనసాగిస్తూ వస్తున్నారు. కార్యవర్గ కాల పరిమితి రెండు సంత్సరాలే అయినప్పటికి యువజన సంఘం నేటికి నాటి కమిటీని కొనసాగించడం విచారకరమని గ్రామస్తులు నిట్టూరుస్తున్నారు. యువజన సంఘం ఏర్పడినప్పుడు గ్రామానికి చెందిన ఒక నెల చక్కర కోటాను విక్రయించి అపట్లో యుజన సంఘానికి భవనాన్ని నిర్మించారు. కొన్నాళ్ళు యువజన సంఘం కార్యకలాపాలను భవనంలోనే నిర్వహించింది. అయితే గ్రామానికి కెనరా బ్యాంకు మంజూరు కావడంతో యువజన సంఘానికి చెందిన భవనాన్ని కెనరా బ్యాంకుకు అద్దెకు ఇచ్చారు. ఈ నేపథ్యంలో భవనం అద్దె యువజన పంఘం కార్యవర్గం అనుభవిస్తూ వస్తుంది. కొన్నాళ్ళకు భవనం శిథిలావస్థకు చేరడం, బ్యాంకు సేవలు విస్తరించడంతో భవనం అసౌకర్యంగా మారింది. దీంతో 10 సంవత్సరా క్రితం అదే ప్రాంగణంలో మరో భవనం నిర్మాణం చేశారు. ఈ నేపథ్యంలో రెండు భవనాలకు సంబంధించిన ప్రతి నెల అద్దె నేటికి యుజన సంఘం అనుభవిత్తోంది. ప్రస్తుతం నెలఅద్దె 12వేల రూయల వరకు చెల్లిస్తుట్లు సమాచారం. యువజన సంఘం నాటి నుండి నేటి వరకు ఏలాంటి సేవ కార్యక్రమాలు నిర్వహించ లేదని గ్రామానికి అవసరమైయ్యే ఏలాంటి కార్యక్రమాలు చేయలేదని దాదాపు 40 ఎళ్ళకు పైగా యుజన సంఘం అద్దె ఎవ్వరు భోంచేస్తున్నారు అనేది గ్రామస్తులకు అంతు చిక్కనిదిగా మారింది. అయితే అపట్లో యువజన సంఘంలో ఉన్న గ్రామానికి చెందిన వ్యక్తి ప్రతి నెల అద్దె తీసుకుంటున్నారని పలువురు గ్రామస్తులు చెబుతున్నారు. ఇన్నాళ్ళుగా వచ్చిన అద్దె నిధులు ఎం చేస్తున్నారని గ్రామస్తులకు అంతుచిక్కని



కెనరా బ్యాంకు కొనసాగుతున్న యువజన సంఘం భవనం

సమస్యగా పరిణమిల్లుతోందని అంటున్నారు. యువజన సంఘం కార్యవర్గాన్ని రద్దు చేయాలని భవనాన్ని గ్రామ పంచాయతీ ఆదీనంలోకి తీసుకోవాలని ప్రతి నెల వచ్చే అద్దె నిధులను గ్రామ అవసరాలకు కాని స్థానిక ప్రభుత్వ పాఠశాల అవసరాలకు వ్యచ్ఛించాలని గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. లేని పక్షంలో ఈ సమస్య చిలికి చిలికి గాలివానగా మారుతుందని యువజన సంఘం భేషరతుగా స్వచ్ఛంధంగా గ్రామ పంచాయతీకి అప్పగించాలని డిమాండ్ చేస్తున్నారు. లేని పక్షంలో యువజన సంఘాన్ని రెన్యూవల్ చేయించి అన్ని వర్గాల నుండి సభ్యులను కలుపుకుని నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. నూతన కార్యవర్గం సహితం అద్దె నిధులను స్వచ్ఛంద కార్యక్రమాలకు వినియోగించే విధంగా చూడాలని గ్రామస్తులు భావిస్తున్నారు.

## కందవాడలో ప్రభుత్వ భూమిని కబ్జా నుండి కాపాడండి



### -చేవెళ్ల ఆర్డిఓ చంద్రకళకు సునిల్ చారి పిర్యాదు

**చేవెళ్ల, జూలై 2, ప్రభాతవార్త :** అంతారం గ్రామంలోని సర్వేనంబర్ 185లో అసైన్డ్ భూమిని పలువురు కబ్జా చేశారని, సర్వే చేసి 185 సర్వేనంబర్ హద్దులునిర్దారించాలని అంతరం గ్రామానికి చేందిన నరేందర్, క్రిష్ణా, సంజీవలు జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేశారు. బుదవారం కలెక్టర్ కార్యాలయంలో అసైన్డ్ భూమి కబ్జాకు గురైతున్న సంబందిత అధికారులు పట్టించుకోవడం లేదని పిర్యాదు చేశారు. సర్వేనంబర్ 185 సుమారు 50 ఎకరాలు ప్రభుత్వ అసైన్డ్ భుమి ఉందని, చుట్టు పక్కల వారు ప్రభుత్వ భూమిని అక్రమించుకుని కబ్జా చేశారని తెలిపారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకుని ప్రభుత్వ భూమిని కబ్జాదారుల నుంది విడిపించాలని కోరారు. గతంలో చేవెళ్ల తహసీల్దార్‌కు ఆర్డిఓకు పిర్యాదు చేశామని తెలిపారు. సంబందిత అధికారులు స్పందించి ప్రభుత్వ సర్వేనంబర్ 185కి హద్దులు నిర్ధారించాలని కోరారు. కందవాడ రెవెన్యూ పరిధిలోని సర్వేనంబర్ 779లోని ప్రభుత్వ భూమిని గ్రామానికి చేందిన కుర్వ మల్లేష్, సుధాకర్‌లు గౌండ్ల విఠలయ్య ఇంటి వెనుక నుండి బైండ్ల వెంకటయ్య ఇంటి వరకు గల ప్రభుత్వ భూమిని కబ్జా చేశారని గ్రామానికి చేందిన సునిల్ చారి చేవెళ్ల ఆర్డిఓ చంద్రకళకు పిర్యాదు చేశారు. గత నెల 24వ తేదిన సర్వేనంబర్ 779ని సర్వే చేసి ప్రభుత్వ భూమికి హద్దులు పాతారని, ప్రభుత్వం పాతిని హద్దులను తొలగించి ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నారని పిర్యాదు చేశారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకుని ప్రభుత్వ భూమిని కబ్జా నుండి విడిపించాలని పిర్యాదు చేశారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నారని వచ్చిన పిర్యాదుపై వెంటనే చేవెళ్ల ఆర్డిఓ చంద్రకళ స్పందించి ప్రభుత్వభూమి చుట్టు పెన్సింగ్ వెసి బోర్డు పెట్టాలని చేవెళ్ల తహసీల్దార్ క్రిష్ణను అదేశించారు. ప్రభుత్వ భూమిలో పనిచేస్తుంటే నిలుపు చేశారని, ప్రభుత్వ భూమి చుట్టు పెన్సింగ్ వెస్తామని చేవెళ్ల తహసీల్దార్ క్రిష్ణ పిర్యాదు దారుడు సునిల్ చారికి తెలిపారు.

## ప్రభుత్వ వైద్యురాలు సరితకు వైద్య శిరోమణి బిరుదు



**షాద్‌నగర్, ప్రభాతవార్త, జులై2 :** కొవిడ్ సమయంలో అందించిన సేవలకు గుర్తింపుగా షాద్‌నగర్ కమ్యూనిటీ ఆసుపత్రిలో చిన్న పిల్లల విభాగం వైద్యురాలు సరితకు వైద్య శిరోమణి బిరుదు అందుకున్నారు. హైదరాబాద్‌కు చెందిన నవకళా వేదిక ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో బుధవారం ఆమెకు ఈ బిరుదును అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా ఆసుపత్రిలో, కిమ్స్ ఆసుపత్రిలో కోవిడ్ సమయంలో వైద్య సేవలు అందించి ఎన్నో ప్రాణాలను కాపాడినట్లు తెలిపారు. దీనికి గుర్తింపుగా ఈ పురస్కారం అందుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా నవకళా వేదిక నిర్వాహకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ స్పీకర్ మధుసూదనాచారి, బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ చిరంజీవులు, బీసీ కమిషన్ సభ్యుడు తిరుమలగిరి సుందరం, సరస్వతి ఉపాసకులు దైవజ్ఞ శర్మ పాల్గొన్నారు.

### విద్యార్థులను చదువులో ప్రోత్సాహించేందుకు కృషి

**ఘట్‌కేసర్, జూలై 2, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బ్యాగులు, నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. 'యూత్ ఫర్ సేవ' ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం ఈ సేవా కార్యక్రమం నిర్వహించినట్లు వారు తెలిపారు. విద్యార్థుల్లో చదువుపట్ల ఆసక్తిని పెంచి వారిని ప్రోత్సహించేందుకు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని 'యూత్ ఫర్ సేవ' హైదరాబాద్ చాప్టర్ మేనేజర్ మెంగ అరవింద్ తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపల్ నాయకులు విపర్ల హనుమాన్, రాచకట్ల శ్రీశైలం, వేముల జనార్దన్‌గౌడ్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పశువుల పాకలో కాడెద్లు దొంగిలింపు

**నందిగామ జూలై2 ప్రభాతవార్త:** నందిగామ మండల కేంద్రానికి చెందిన వ్యవసాయరైతుశివగళ్ళ జంగయ్య కు చెందిన రూ. 1,50,000 పైగా విలువచేసే కాడేద్లు మూడు రోజుల క్రితం తనపశువులపాకనుండి దొంగిలించినట్లు బాధిత రైతు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. వ్యవసాయ పశుపోషణపై ఆధారపడి జీవనంగడిపే రైతు కాడెద్లు మాయంతో దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాడు. ప్రభుత్వం ఆర్థిక సాయం చేసి రైతు కుటుంబాన్నిఆదుకోవాలని మొరపెట్టుకుంటున్నారు.

### సిగ్నల్ యూట్యూబ్‌పై పోలీసులకు ఫిర్యాదు



**ఆమనగల్లు, జూలై2, ప్రభాతవార్త:** కల్వకుర్తి శాసనసభ్యుడు కసిరెడ్డి నారాయణరెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు, అర్థరహిత ఆరోపణలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టించిన సిగ్నల్ యూట్యూబ్ తెలుగు ఛానల్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేస్తూఆమనగల్లుకాంగ్రెస్ పార్టీ స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేసింది. పట్టణఅధ్యక్షుడువస్పులమానయ్య అధ్యక్షతన రాత పూర్వకంగాఎస్సై బి.వెంకటేశ్‌కుఫిర్యాదుపత్రం అందజేశారు. ఈసందర్భంగా మండలపార్టీ మాజీ అధ్యక్షుడు మండ్లి రాములు, మార్కెట్ కమిటి డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, తాళ్ళరవిందర్‌తో కలిసి వస్పుల మానయ్య మాట్లాడుతూ కల్వకుర్తి శాసనసభ్యుడిగా కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రజలకు నిస్వార్థంతో చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని, సుధీర్ఘకాలంగా పరిష్కారానికి నోచుకోని అనేక సమస్యలకు సత్వర పరిష్కారం చూపి ప్రజల మన్ననలను పొందుతున్న నాయకుడు కసిరెడ్డి అని వారు కొనియాడారు. అలాంటి నాయకుడిపై నిందలు మోపుతూ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు సిగ్నల్ యూట్యూబ్ ఛానల్ ప్రయత్నించిందని ఆరోపించారు. అర్థరహిత ఆరోపణలు ప్రసారం చేసిన సిగ్నల్ యూట్యూబ్ ఛానల్‌పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఫిర్యాదు చేశారు. మెకానిక్‌బాబా, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి ఫరీద్, కాంగ్రెస్‌యూత్ వైస్ ప్రెసిడెంట్ కొండల్‌రెడ్డి, కండెసాయి, నాజర్, దుద్దు కృష్ణ, హరిలాల్, మహేశ్, పూసలి పరమేశ్, రాజ్‌కుమార్, గాజుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తాం

**చేవెళ్ల, జూలై2, ప్రభాతవార్త:** చేవెళ్ల జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలోనెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని చేవెళ్ల మాజీ జడ్‌పిటిసి మర్పల్లి మాలతీ క్రిష్ణారెడ్డి అన్నారు. బుదవారం చేవెళ్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చేవెళ్ల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సుమారు 600 మంది బాలికలు విద్యనభ్యసిస్తున్నరని, వారికిసరిపడాతరగతి గదులు లేక వరండాలోనే విద్యనభ్యసిస్తున్నారని పాఠశాల అద్యాపకులు తెలిపారు.

ఉన్నతరగతిగదులు వర్షం పడితే చాలు వర్షం నిటితో నిండిపోతున్నా యన్నాయని పిర్యాదుచేశారు. బాలికలకు వాష్‌రూంలు ఇబ్బందులు పడుతున్నారని, సుమారు600మందిబాలికలకు ఒక్క వాష్‌రూంలేక పాఠశాలకు రావాలంటేనే బాలికలు భయ పడుతున్నారని తెలిపారు బాలికలపాఠశాలలో సమస్యలుతీష్టవేశాయని, మంచినిటి సమస్య, తరగతి గదుల సమస్య, వాష్‌రూంలసమస్య తీవ్రంగాఉందని తెలిపారు.



పాఠశాలలోని నెలకొన్నస మస్యలనుత్వరలో పరిష్కిరించడ జరుగుతుందని, బాలికలకు వాష్‌రూంలు, ఆదనపు తరగతి గదులను ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని చేవెళ్ల మాజీ జడ్‌పిటిసి మర్పల్లి మాలతీ క్రిష్ణారెడ్డి హమి ఇచ్చారు. పాఠశాలలో నెల కొన్న సమస్యలను తీర్చడంతో పాటు బాలికలకు మంచినిటి సమస్య, వాష్‌రూంల సమస్యను ముందుకు తీర్చుతామన్నారు.

## అక్రమ రవాణా నిర్మూలనలో ప్రజలు భాగస్వామ్యులు కావాలి: సిడిపిఓ స్వాతి

**ఘట్‌కేసర్‌రూరల్, జూలై2, ప్రభాతవార్త:** మనుష్యుల అక్రమ రవాణా నిర్మూలనలో ప్రజలు భాగస్వామ్యం కావాలని అల్వాల్ సీడీపీవో స్వాతి అన్నారు. హైదరాబాద్‌కు చెందిన ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ, జిల్లా మహిళా శిశుసంక్షేమ శాఖ అల్వాల్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పోచారం మున్సిపల్ అన్నోజిగూడ ఎస్ఎల్ఎన్ఎస్ ఫంక్షన్ హాలులో బుధవారం మానవ అక్రమ రవాణాపై స్థానిక ప్రజలతో కలిసి రెండు రోజుల పాటు నిర్వహించనున్న శిక్షణ సదస్సు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిడిపిఓ స్వాతి. ప్రజ్వల సంస్థ కో ఆర్డినేటర్ సురేశ్‌కుమార్‌లు పాల్గొన్నారు. ఈసందర్భంగా సీడీపీవో మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా అనేది ప్రపంచ వ్యాప్తంగా అత్యంత వేగంగా విస్తరిస్తున్న పెనుభూతమని అన్నారు. ఎంతో మంది అమ్మాయిలు మహిళలు ఎక్కువగాబాధితులుగా మారుతున్నారని అన్నారు. నిత్యం సమాజంలో ప్రజలతో సన్నిహితంగా మెలిగే అంగన్‌వాడీ టీచర్లు వారి ఆర్థిక స్థితిగతులను గమనించి వారికి అవగాహన కల్పించాలని అన్నారు. ముఖ్యంగా పాఠశాలలు, మహిళాసంఘాల వారికి అవగాహన కల్పించాలని అన్నారు. సైబర్ ట్రాఫికింగ్ అనేది చాల వేగంగా విస్తరిస్తున్న జటిల్యమైన సమస్యయని అన్నారు. మానవ అక్రమ రవాణా నివారణలో భాగంగా పిల్లలకు ఫోన్ ఉపయోగించడం ద్వారా వచ్చే నష్టాలను తెలియజేయాలని అన్నారు. అక్రమ రవాణాను ఆదిలోనే పసిగట్టి అడ్డుకుంటే ఆడపిల్లలను రక్షించుకోవచ్చని అన్నారు. నిత్యం ఎదో చోట మహిళలు ఈ సమస్యబారిన పడుతున్నారని అన్నారు. ముఖ్యంగా పేద మధ్యతరగతికి చెందిన మహిళలు, యువతులు ఉద్యోగం, ప్రేమపెళ్లి, సినిమా అవకాశాల పేరుతో మోసాలకు గురిఅవుతున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు దీనిపై అవగాహన కల్గియుండాలని సూచించారు. ప్రతి అంగన్‌వాడీ టీచర్ తమ పరిధిలోని మహిళలకు, యువతులకు అవగాహన కల్పించాలని, ఎమైనా సమస్యలుంటే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. దీని వలన చాలా మంది అమ్మాయిలు రక్షింపబడుతారని అన్నారు. మానవ అక్రమ రవాణా నిర్మూలన కొరకు ప్రజ్వలన సంస్థ గత 29 సంవత్సరాల నుండి లైంగిక వ్యాపారానికి వ్యతిరేకంగా పనిచేస్తూ 29 వేల 600 మంది అమ్మాయిలను కాపాడి పునరావాసం కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజ్వలన సంస్థ వ్యవస్థాపకురాలు పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ సునీత కృష్ణన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంస్థ ప్రభుత్వ అధికారులు, పౌరుల సహకారంతో పనిచేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజ్వల సంస్థ అసిస్టెంట్ కో ఆర్డినేటర్లు అంబర్‌సింగ్, మితాళి రాజ్, భూపాల్, అంగన్‌వాడీ టీచర్లు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలి

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జులై2 :** పాశమైలారంలోని సిగాచి పరిశ్రమలో భారీ పేలుడు సంభవించి సుమారు 50 మందికి పైగా కార్మికులు మరణించడం తీవ్రంగా కలచివేసిందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. మృతదేహాలు గుర్తుపట్టలేని స్థితిలో మాంసపు ముద్దలుగా మారిన తీరును చూస్తుంటే ఆ పేలుడు ఎంత తీవ్రంగా ఉందో అర్థమవుతుందని అన్నారు. ఇలాంటి సంఘటన గత సంవత్సరం షాద్‌నగర్‌లో ఓ గ్లాస్ పరిశ్రమలో జరిగిన దుర్ఘటనలో అనేక మంది మరణించిన తర్వాత కూడా అధికారులు అన్ని పరిశ్రమలను తనిఖీలు చేసి భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నారో లేదో తెలుసుకోలేదని, ఇప్పటికైనారెవెన్యూ అధికారులు, పోలీసులు, పరిశ్రమల యాజమాన్యాలు ఒక కార్యక్రమాన్ని రూపొందించి నియోజకవర్గంలోని అన్ని పరిశ్రమలను తనిఖీ చేయాలని అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే ప్రతిపక్ష పార్టీలు, ప్రజలు, ప్రజా సంఘాల నుండి పోరాటాలు తప్పవని పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి హెచ్చరించారు.

## డ్రైనేజీ పనులకు నిధులు కేటాయించాలి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జులై2 :** షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు భగత్‌సింగ్ కాలనీలో ఓపన్ డ్రైనేజీ చిన్నగా ఉండడంతో మురుగు నీరు కాలనీలోని ఇళ్లలోకి వస్తుందని, డ్రైనేజీ సామర్థ్యం పెంచేందుకు నిధులు కేటాయించాలని కోరుతూ వార్డు ప్రజలు, కాంగ్రెస్ నాయకులు బుధవారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను క్యాంపు కార్యాలయంలో కలుసుకొని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నడికుడ సరిత, కాంగ్రెస్ నాయకులు నడికుడ యాదగిరి యాదవ్, పిప్పల వెంకటేష్ యాదవ్, రోమియో రమేష్, కిందిబాయి మహేందర, శ్రీనివాస్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా రామచంద్ర రావు ఎంపిక పట్ల హర్షం

**నందిగామ, జూలై2ప్రభాతవార్త :** రాష్ట్ర బిజెపి అధ్యక్షుడిగా రామచంద్రరావు ఎంపికపై నందిగామ మండల బిజెపి సీనియర్ నాయకులు పాత్లవత్ హేమంత్‌నాయక్ బుధవారం వర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివాద రహితుడు, సౌమ్యుడిగా పేరున్న మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావును బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగాఎంపిక చేయడం హర్షించదగ్గ విషయంగా పేర్కొన్నారు. విద్యార్థిదశ నుండి ఏబీవీపీకి సంగు పరివార్ క్షేత్రాలలో జాతీయవాదిగా పనిచేశారని, పార్టీశ్రేణులువారి నాయకత్వంలో ముందుకెళ్తారని ఆశిస్తున్నారని అన్నారు. సీనియర్ వకీల్‌సాబ్ రామచంద్రరావు నేతృత్వంలో రాబోయే ఎన్నికల్లో కాషాయ జండా రెపరెపలాడడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## పూర్వ విద్యార్థినుల అపూర్వక కలయిక



**ఆమనగల్లు, జూలై2, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ బాలికలఉన్నతపాఠశాలకు చెందిన 2004-05 పదవతరగతి విద్యార్థినులు రెండు దశాబ్దాల తరువాత కలుసుకుని సందడి చేశారు. చాలా రోజుల తరువాతకలుసుకున్న బాల్యమిత్రులు ఒక్కసారిగి ఉద్వేగానికి గురై ఆప్యాయతతోపలకరించి అనురాగాలు చాటుకున్నారు. ఆమనగల్లు పట్టణంలోని శ్రీలక్ష్మీగార్డెన్స్‌లో బుధవారం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు పూర్వ విద్యార్థినుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. సమ్మేళనంలో2004-05 పదవతరగతి విద్యార్థినులు పెద్దసంఖ్యలో హాజరైనారు. నాడు విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను ఆహ్వానించి సమ్మేళనాన్నిమరింత ఆకట్టుకునేలా చేశారు. ఒకరినొకరు పరిచయం, నేటిస్థితిగతులు పంచుకుంటూ సంబురపడ ిపోయారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ సందడి చేశారు. ఉపాధ్యాయుల ఉపాద్యాయుల బృందం శోభారాణి, హేమలత, నారాయణ గౌడ్, లలిత, శిలా, కరుణ, రాజేశ్వరి, శోభారాణి, బుచ్చమ్మ, ఎలిజబెత్, శ్యామలాదేవి, కుమార్ ఆహ్వానించి నాటి వారి సేవలను గుర్తుగా వారిని శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. అనంతరం ఆటపాటలతో వేదికవద్ద సందడి చేశారు. పూర్వపువిద్యార్థులుస్వాతి, పల్లవి పాల్గొన్నారు.

### ఉపాధ్యాయులు ఆర్థిక సాయం చేయడం అభినందనీయం



**పెద్దేముల్, జులై2, ప్రభాతవార్త:** భాధిత కుటుంబానికి ఉపాధ్యాయులు ఆర్థిక సహాయం చేయడం అభినందనీయమని మాజీ సర్పంచ్ పి.ప్రకాశం అన్నారు. గత నాలుగైదు సంవత్సరాల క్రితం పెద్దేముల్ మండలం మంబాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో మద్యాహ్న భోజనం (సిసిహెచ్) కుక్ కమ్ హెల్పర్‌గా పనిచేసిన సాయమ్మ ఇటీవల మృతిచెందారు. ఆమే పనిచేస్తున్న సమయంలో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులు మాధురి, సరిత, విద్యావతి, క్రిష్ణయ్య, అంజయ్య, శ్రీనివాస్, శ్రీధర్, హరిక్రిష్ణలు బుదవారం బాధిత కుటుంబానికి రూ. 7500 ఆర్థిక సహాయం అందజేసి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తంచేశారు. ఈ సందర్భంగామాజీ సర్పంచ్ ప్రకాశం మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యాభివృద్ధికే కాకుండా మానవత్వంతో భాధితకుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి సమాజంలోఆదర్శంగా నిలిచారని అన్నారు. విధులు నిర్వహించిన పాఠశాలతోపాటు అందులో పనిచేసిన వారిని గుర్తించుకొని భాధిత కుటుంబానికిఅండగానిలవడంసంతోషకరమైన విషయమని కొనియాడారు. కాంగ్రెస్ యువనాయకులు పి.కిరన్, కిష్టప్ప ఆచారీ, ఇస్మాయిలప్ప, యేసురత్నం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

### నిరుపయోగంగా బాలికల ఐటిఐ కళాశాల

**ఘట్‌కేసర్, జూలై 2, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్‌లో నిర్మించిన బాలికల ఐటిఐ కళాశాలలో ప్రభుత్వ నిర్లక్ష్యంతో విద్యార్థులకు అడ్మిషన్ల ప్రక్రియ చేపట్టలేదని ఘట్‌కేసర్ రైతు సేవా సహకార సంఘం డైరెక్టర్-మాజీ ఎంపిటిసి రేసు లక్ష్మారెడ్డి ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి కార్మిక, ఉపాధికల్పనాశాఖ మంత్రి చామకూరమల్లారెడ్డి చొరవతో కొండాపూర్‌లోని ప్రభుత్వభూమి 2 ఎకరాల స్థలంలో బాలానగర్‌లోని హిందుస్థాన్ ఏరోనాటికల్ లిమిటెడ్ సంస్థ కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ (సిఎస్ఆర్) నిధులు రూ.8 కోట్లతో బాలికల ఐటిఐ కళాశాలను నిర్మించారని తెలిపారు. హెచ్ఎఎల్ ఆత్యాధునిక హంగులతో అన్ని రకాల సాంకేతిక పరికరాలను సమకూర్చి బాలికలకు టెక్నికల్ శిక్షణను అందించేందుకు హాస్టల్ కూడా ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. 2024డిసెంబర్‌లో రాష్ట్ర ఐటీ, అసెంబ్లీ వ్యవహారాల శాఖ-జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రుల చేతుల మీదుగా కళాశాల భవనానికి ఆర్భాటంగా ప్రారంభోత్సవం చేశారని తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికి గాను మే నెలలో బాలికలకు అడ్మిషన్లు జరగాల్సి ఉండగా అధికారులు ఆప్రక్రియను చేపట్టలేదని విమర్శించారు. నూతన ఐటిఐ మంజూరు కాక ఇతర చోట్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతుండగా ఇక్కడ మాత్రం అన్ని హంగులతో భవనం నిర్మించినప్పటికి జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్‌బాబు ఐటిఐ కళాశాలను ప్రారంభించి మరచిపోయారని అధికారులు నిద్రలోంచి మేల్కొని అడ్మిషన్లను తీసుకొని బాలికలకు శిక్షణ ఇచ్చేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని రేసు లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు .